

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 | సంచిక : 121 | ఎడిటర్ : నరేష్ సాకే | వార సంచిక : ( 20-11-2022 ) | పేజీలు : 12

## వీరమహిళలే జనసేన పార్టీకి అండ

నుదుట కుంకుమ పోయినా ఫర్వా లేదు... ధైర్యం కోల్పోవద్దని చెప్పి ఖడ్గ తిక్కనను యుద్ధానికి పంపిన ఆయన భార్య, తల్లి వంటి మహిళలే జనసేన పార్టీకి స్ఫూర్తిదాయకమని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఎంతటి రాక్షసుడినైనా శక్తి స్వరూపిణి అంతం చేయగలదని, అందుకే జనసేన మహిళా విభాగానికి వీర మహిళ విభాగమని నామకరణం చేశామని చెప్పారు. వీర మహిళలే జనసేన పార్టీకీ అండదండ అన్నారు. వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి 194వ జయంతి వేడుకలు జనసేన పార్టీ హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఝాన్సీ లక్ష్మీబాయ్ చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీరమహిళలను ఉద్దేశించి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "సామ్రాజ్య రక్షణ కోసం ఝాన్సీ లక్ష్మీబాయి చేసిన పోరాటం ఎందరికో స్ఫూర్తి. మాతృభూమి కోసం బిడ్డను వీపు మీద కట్టుకొని గుర్రపు స్వారీ చేస్తూ యుద్ధం చేయడం నాలో స్ఫూర్తి రగిలించింది. పరాయి పాలకుల అణచివేతపై తిరుగుబాటు జరిపి ప్రాణాలర్పించిన ధీరవనిత ఆమె.

*** రాజకీయాలు అంటే నోరేసుకొని పడిపోవడం కాదు**

రాజకీయ నాయకులు అంటే గొంతేసుకొని పడిపోవడం, నోటికొచ్చినట్లు తిట్టడం కాదు. చదువుకున్న వాళ్లు.. పాలనాపరమైన, విధానపరమైన పాలసీలపై అవగాహన కలిగిన వాళ్లు.. పోరాటం చేయగల సత్తా ఉన్న మహిళలు రాజకీయాల్లోకి రావాలి. అలాంటి వాళ్లు సగటు కుటుంబాల నుంచే




వస్తారు. రాజకీయాల్లో బాధ్యత కలిగిన మహిళా నాయకులు ఉండాలని కోరుకుంటాను. అప్పట్లో రమిజాబీ రేప్ కేసు ఎంతో సంచలనం సృష్టించింది. మేము స్కూల్ కు వెళ్తుంటే దారిలో గోడలపై రమిజాబీకి న్యాయం చేయాలని రాసుండేవి. రమిజాబీకి న్యాయం జరగాలని అందరూ ముక్త కంఠంతో కోరారు. ఇప్పుడు రాజకీయ నాయకులు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. ఒకట్రెండు మానభంగాలు జరిగినా పట్టించుకోవాల్సిన అవసరం లేదు అన్నట్లు మాట్లాడుతున్నారు. ఆ మైండ్ సెట్ ను మనం మార్చాలి. సుగాలీ ప్రీతిపై అఘాయిత్యం చేసి హత్య చేశారు. దివ్యాంగురాలైన ఆమె తల్లి న్యాయం కోసం ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉంది. అయినా సమాజంలో చలనం లేకుండా పోయింది. ఆడబిడ్డల సంరక్షణ చాలా ముఖ్యమైనది" అన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు నిండా అశ్రు పరివాహకం!



రాజంపేట ( జనస్వరం ) : అన్నమయ్య ప్రాజెక్ట్ కన్నీటి వరదతో నిండిపోయింది.. ఏడాదిగా ఏకధాటిగా పారుతున్న బాధితుల కష్టాల ప్రవాహానికి ఈ అమానవీయ సర్కారు కొట్టుకుపోయేందుకు సిద్ధంగా ఉంది. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వ అధినేత సాయం చేసే విషయంలో మోసం చేస్తున్న తీరు బాధితుల కడుపు మండేలా చేస్తోంది. పరిహారం ఇవ్వమంటే పరిహాసం చేస్తున్న ప్రభుత్వ అసమర్ధతను బాధితులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆవేదనలో ఉన్న బతుకులకు ఆలంబనగా ఉండాల్సిన సొంత జిల్లా ముఖ్యమంత్రి కల్లబొల్లి మాటలతో కాలం గడిపేస్తున్న తీరు వేదన కలిగిస్తోంది.

**( మిగతా 3 లో )**

దళిత భూములు అక్రమంగా కబ్జా చేసిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు 5

వైసీపీ భూ భకాసురుల నుంచి రాష్ట్రాన్ని కాపాడండి 7

రిటైర్డ్ ఆర్మీ జవాన్ కుటుంబానికి న్యాయం చేయండి 9

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీభాయి జయంతి వేడుకలు 12

## "జల్సా" చిత్ర ప్రదర్శన ద్వారా రూ. కోటి విరాళం సేకరించి అభిమానం చాటుకున్న జనసైనికులు



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజును పురస్కరించుకొని "జల్సా" చలన చిత్రం ప్రత్యేకంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శించటం ద్వారా "నా సేన కోసం నా వంతు" అనే కార్యక్రమానికి రూ. కోటి విరాళం సేకరించి అభిమానం చాటుకున్నారు. జన సైనికులు సాయి రాజేష్, ఎస్.కే.ఎన్., సతీష్ భొట్ట, ధర్మేంద్ర. రూ. కోటి చెక్ రూపంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు గారి చేతుల మీదుగా గురువారం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి అందజేశారు. "జల్సా" చలన చిత్రం ప్రత్యేక ప్రదర్శనలో కీలక భూమిక పోషించిన వారిలో ఉమా నాగేంద్ర, శ్రీధర్ ఉన్నారు. యతింద్ర, జ్ఞానవర్ష, నవీన్ సహకరించారు. పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు సందర్భంగా "జల్సా" చలన చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శించాలని పూనుకోవడం, తద్వారా సేకరించిన రూ. కోటి జనసేన పార్టీకి విరాళంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారికి అందజేసి ఆయన మన్ననలు పొందడమనేది జనసైనికులకు, వీరమహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

## అప్రజాస్వామికంగా వినుతాకోటకు నోటీసులు అందించిన పోలీసులు

శ్రీకాళహస్తి, (జనస్వరం) : ఇళ్ళ నిర్మాణాల్లో అవకతవకలు ఉంటే నిరూపించాలని పవన్ కళ్యాణ్ కి ఓపెన్ ఛాలెంజ్ విసిరిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే, ఛాలెంజ్ స్వీకరించి మోసాన్ని నిరూపిస్తామని ఈరోజు చర్చకు సిద్ధం అన్న శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన ఇంఛార్జి వినుత కోటా దమ్ముగా ఛాలెంజ్ ను ఎదుర్కోలేక శ్రీకాళహస్తి ఎమ్మెల్యే దొడ్డి దారిన పోలీసులను అడ్డు పెట్టుకుని మమ్మల్ని ఛాలెంజ్ కి రాకుండా ఆపాలని ప్రయత్నించడం ఎమ్మెల్యే అసమర్ధకు, అధైర్యానికి నిదర్శనం అని తెలిపారు. ఛాలెంజ్ ఎదుర్కోవడానికి దమ్ము, ధైర్యం లేనపుడు విసరడం ఎందుకు! రాష్ట్రంలో సెక్షన్ 30 యాక్ట్ కేవలం జనసేన పార్టీకి మాత్రమేనా! అని ప్రశ్నించారు.



## పూర్తి పరిజ్ఞానం లేని వైసీపీ మంత్రులకు అందించినట్లే అందరికీ 'స్క్రిప్ట్' అందిస్తారా..?



**న్యూస్ ( జనస్వరం )** : జనసేనలో ఎవరికీ 'స్క్రిప్ట్'లు అందించాల్సిన అవసరం లేదు. పార్టీలో గ్రామీణ స్థాయిలో ఉన్న అతి సామాన్య జన సైనికులు, వీర మహిళలు కూడా తమకున్న సామాజిక అవగాహనతో స్వంత పరిజ్ఞానంతో మాట్లాడతారు. అయినా పరిపాలన గాలికొదిలేసి పవన్ కళ్యాణ్ గారు ఎవరితో, ఏం మాట్లాడారోనని మంత్రులు ఎందుకు ఆవేదన చెందుతున్నారో వారికే తెలియాలి. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు పవన్ కళ్యాణ్ గారిపై ఉన్న గౌరవంతో ఆయనను ఆహ్వానించి మర్యాదపూర్వకంగా మాట్లాడిన మాటలు కూడా విడమరచి చెప్పాలని వైసీపీ మంత్రులు అడగడం వెనుక భయమో, అభద్రతా భావమో కూడా వారికే అర్థం కావాలి.

# మడ అడవులపై పోరాటం చేసి విజయం సాధించిన బొలిశెట్టి సత్యనారాయణ

## ఎడిటోరియల్

విశాఖపట్నం ( జనస్వరం ) : జనసేన పర్యావరణ పరిరక్షణ విషయంలో మరొక ఘన విజయం సాధించింది. దీనిని తన భుజ స్కంధాలపైన వేసుకొని చివరి వరకు పోరాటం చేసి గెలుపు సాధించిన ప్రముఖ పర్యావరణవేత్త, జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ గారికి అందరూ అభినందనలు తెలుపుతున్నారు. ఇక విషయానికి వస్తే పేదలందరికి ఇళ్ళు పేరుతో అవినీతి, అక్రమాలు చేయడం పరిపాటి అయింది జగన్ రెడ్డి ప్రభుత్వానికి. ఇందులో భాగంగా యూనివర్సిటీ స్థలాలు, స్కూలు స్థలాలు, స్మశానాలు, మడ అడవులు, అటవీ భూములు, ఆవ భూములు అనేది లేకుండా ఎక్కడపడితే అక్కడ స్థలాలు తీసుకొని అభివృద్ధి పేరుతో పర్యావరణ విధ్వంసం చేస్తున్నారు. అందులో భాగంగా కాకినాడ మడ అడవులను నాశనం చేసి అక్కడ పేదలకు ఇల్లు కట్టిస్తామని మాయ ప్రకటన చేయడంతో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం పైన జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ సాక్షాలతో సహా చెన్నై జాతీయ హరిత ట్రిబ్యునల్ శాఖలో కేసు నంబర్ 65/2020 దాఖలు చేశారు. దీనిపైన స్పందించిన ట్రిబునల్ పర్యావరణ విధ్వంసం పైన ఒక కమిటీ వేసింది. సదరు కమిటీ రిపోర్ట్ ప్రకారం తాత్కాలిక పరిరక్షణ ఉత్తర్వులు జారీ చేశారు.




సదరు ఉత్తర్వులోని స్థూల అంశాలు :

1. రాష్ట్ర ప్రభుత్వం కోస్తా రెగ్యులేషన్ జోన్ నిబంధనలు ఉల్లంఘన చేయడానికి వీలు లేదు.
2. మడ అడవులను నిబంధనలు ఉల్లంఘన చేసే విధ్వంసం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు చేయకూడదు.
3. రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ ద్వారా సముద్రపాయకి ఎటువంటి అడ్డంకులు లేకుండా సముద్ర జలాలు స్వేచ్ఛగా పారేలా చర్యలు తీసుకోవాలి.
4. పిడబ్ల్యుడి మరియు కాకినాడ పోర్టు వారు సంయుక్తంగా రహదారుల పైన ఉన్న మొక్కల పెంపకం కోసం అవసరమైన రక్షణ బాక్సులు ఏర్పాటు చేసి సముద్ర నీరు వాటికి అందేలా చర్యలు తీసుకోవాలి.
5. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అక్కడ 18 ఎకరాల భూమిలో జరిగిన మడ అడవుల విధ్వంసం తాత్కాలిక నష్టపరిహారం కింద ఐదు కోట్ల రూపాయలతో అక్కడ మరలా మడ అడవుల నిర్మాణం కోసం వెచ్చించాలి. ఈ సొమ్ము రాష్ట్ర ప్రభుత్వం తీర్పు వచ్చిన ఆరు నెలల లోపు చెల్లించాల్సిన బాధ్యత ఉన్నది. అలా చెల్లించని పక్షంలో ఆంధ్రప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ వారు వాటిని ప్రభుత్వం దగ్గర నుంచి రాబట్టాల్సిన బాధ్యత మరియు మడ అడవుల పెంపకం సంరక్షణ కోసం వెచ్చించాలి.
6. అక్కడ జరిగిన పూర్తిస్థాయి పర్యావరణ విధ్వంసం పైన విచారణ తగు ఆధారాలతో చేసి రిపోర్టు చేయడం కోసం ఒక 6 మంది నిపుణులతో కూడిన కమిటీని నియమించారు. దీనిలో జాతీయ, రాష్ట్ర కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ మరియు ఇతరుల సభ్యులుగా ఉంటారు. వీరు ఆరు నెలల లోపు పూర్తి పర్యావరణ విధ్వంసం పైన విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ కి నివేదిక ఇవ్వాలి. సదరు రిపోర్టులో విధ్వంసం ఏ మేరకు జరిగింది, దాన్ని పునరుద్ధరణకు పరిరక్షణకు ఎంత మొత్తం నష్టపరిహారం అవసరం ఉంది. తదితర అంశాల పైన రిపోర్టు ఇవ్వాలి. ఈ కమిటీ రిపోర్ట్ ఇచ్చిన ఆరు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం సదరు కమిటీ ఇచ్చిన నష్టపరిహారం మొత్తం సొమ్ము జమ చేయాలి.
7. ఆంధ్రప్రదేశ్ కోస్టల్ రెగ్యులేషన్ మేనేజ్మెంట్ అథారిటీ వారు సదరు సొమ్ము జమ చేసిన మూడు నెలలలో పర్యావరణ పునరుద్ధరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టి కనీసం వచ్చే ఐదు సంవత్సరాల కాలంలో 85% పైగా అడవుల పునరుద్ధరణ జరిగేలా చర్యలు తీసుకోవాలి.
8. సదరు కమిటీ మొత్తం అక్కడ ఉన్న 58 ఎకరాలలో మడ అడవుల పెంపకం పరిరక్షణ పైన కూడా పూర్తిస్థాయిలో విచారణ చేసి రిపోర్టు చేయాలి. దానిని రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం దానిని కూడా తప్పక పాటించాలి.
9. కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నిబంధనల మార్పు గాని ఉల్లంఘనలు గాని భవిష్యత్తులో చేయకూడదు, చేయనీయకూడదు, ఇలా పలు సూచనలతో పాటు ఉల్లంఘనల పైన పరిమితులు కూడా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

# ఆక్వా సంక్షోభం_ _ _ ఆదుకోని సర్కార్!

రొయ్యలసాగు సంక్షోభంలో పడింది. రొయ్యల సాగు ఖర్చులు విపరీతంగా పెరగడం ఒక కారణం అయితే, రొయ్యల ధరలు పతనం కావడం మరో కారణంగా చెప్పవచ్చు. రొయ్యల ఎగుమతులు, ధరలు ఆశాజనకంగా ఉంటే ఆక్వాసాగు సిరులు కురిపిస్తుంది. ఏ మాత్రం తేడా వచ్చినా రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది. తాజాగా తలెత్తిన సంక్షోభం మరోసారి ఆక్వా రైతును నష్టాల్లోకి నెడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో రొయ్యల ధరలు తగ్గడం ఓ కారణం అయితే, పెరిగిన సాగు ఖర్చులు మరో కారణంగా చెప్పుకోవచ్చు. సంక్షోభ సమయంలో రొయ్యల రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, మద్దతు ధర తగ్గించి రైతుల వెన్ను విరిచింది. దాణా ధరలు తగ్గేలా చర్యలు తీసుకోవడంతోపాటు, షరతులు లేకుండా రాయితీ ధరకు విద్యుత్ సరఫరా చేయాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది. దీంతో రొయ్యలసాగు మరోసారి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో 3.9 లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోంది. ఇందులో 1.90 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. మరో 2 లక్షల ఎకరాల్లో చేపల సాగు జరుగుతోంది. ఇందుకుగాను మొత్తం 63334 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. మొత్తం మీద 1.35 లక్షల మంది రైతులు ఆక్వా సాగు చేస్తున్నట్టు ఈ క్రాపింగ్ ద్వారా తెలుస్తోంది. వీరిలో 2.5 ఎకరాలలోపు సాగు చేస్తున్న వారు 95277 మంది కాగా, 2.5 నుంచి 5 ఎకరాల్లోపు సాగు చేస్తున్నవారు 22,358 మంది ఉన్నారు. ఇక 5 నుంచి 10 ఎకరాలు సాగు చేస్తున్నవారు 11809 మంది ఉన్నారు. పదెకరాలకంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్న రైతులు 6398 మంది ఉన్నట్టు ప్రభుత్వ గణాంకాల ద్వారా తెలుస్తోంది. ఏటా రాష్ట్రంలో 18 లక్షల టన్నుల ఆక్వా ఉత్పత్తుల ద్వారా రూ.66 వేల కోట్ల ఆదాయం లభిస్తోంది. మనదేశం నుంచి జరిగే ఆక్వా ఎగుమతుల్లో 40 శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయి. రొయ్యలు ఎక్కువగా మన రాష్ట్రం నుంచి చైనా, అమెరికా, ఐరోపా దేశాలకు ఎగుమతి అవుతుంటాయి. ఇటీవల ఈక్వెడార్, ఇండోనేషియా నుంచి పోటీ ఎక్కువైంది. దీంతో మన రొయ్యలకు విదేశాల్లో డిమాండ్ తగ్గింది. ధరలు పతనం అయ్యాయి. వ్యాపారులకు కూడా ధరలు తగ్గించారు. దీంతో ఆక్వాసాగు మరోసారి సంక్షోభంలో పడింది.

• సాగు ఖర్చులు భారం :

రొయ్యల సాగు ఖర్చులు వేగంగా పెరిగాయి. దీనికి తోడు ధరలు పతనం కావడంతో రొయ్యల సాగు రైతులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఆక్వా రైతులను ఆదుకునేందుకు సాధికార కమిటీ వేశామని, ధరలను స్థిరీకరించామని ప్రభుత్వం చెబుతున్నా రొయ్యల ధరల పతనం మాత్రం ఆగడం లేదు. దాణా ధర గడచిన 2 నెలల కాలంలోనే కిలోకు రూ.80 నుంచి రూ.108కి పెరిగింది. సోయా ధరలు పెరగడంతో దాణా ధరలు పెంచాల్సి వచ్చిందని తయారీదారులు చెబుతున్నారు. ఇక కరెంటు ఖర్చు కిలో రొయ్యల సాగుకు రూ.20 నుంచి రూ.40కి పెరిగింది. మరోవైపు నాణ్యమైన వనామీ రొయ్య పిల్లలు అందుబాటులో లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనికి ధరల పతనం తోడైంది. గడచిన ఆరు నెలల కాలంలోనే రొయ్యల ధరలు దారుణంగా పడిపోయాయి. అయినా ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవడం లేదు. 2022 ఏప్రిల్ మాసంలో 30 కౌంట్ కిలో రొయ్యల ధర రూ.600 పలకగా నేడు రూ.400లకు పడిపోయింది. 60 కౌంట్ రూ.400 నుంచి రూ.250కు, 80 కౌంట్ రూ.310 నుంచి రూ.220కు పడిపోయాయి.

• విద్యుత్ రాయితీ కొందరికే....

అధికారంలోకి వస్తే ఆక్వా రైతులను ఆదుకుంటామని అప్పటి ప్రతిపక్షనేత, ప్రస్తుత సీఎం జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అధికారంలోకి వస్తే ఆక్వా సాగుకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది అమలు చేశారు. ఆ తరవాత షరతులు విధించారు. పదెకరాలలోపు ఆక్వా జోన్ లో సాగు చేయడంతోపాటు, అన్నీ అనుమతులు ఉన్న రైతులకు యూనిట్ విద్యుత్ రూ. 1.50కే అందిస్తున్నారు. పదెకరాలు దాటినా, ఆక్వాజోన్ లో లేకపోయినా, అన్నీ అనుతులు లేకపోయినా అలాంటి రైతులు యూనిట్ విద్యుత్ కు రూ.3.85 చెల్లించాల్సి వస్తోంది. దీంతో విద్యుత్ ఖర్చులు రొయ్య రైతుకు భారంగా మారాయి. ప్రభుత్వ రాయితీలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈ క్రాపింగ్ చేయించుకోవాలి. ఇంత వరకు ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఆక్వా రైతులు విద్యుత్ రాయితీ పొందాలంటే ఆక్వా జోన్ పరిధిలో ఉండాలి. జోన్ లను ప్రకటించేది ప్రభుత్వమే. ఇక ఆక్వా రైతులు తాము సాగుచేస్తున్న భూముల రికార్డులు, వన్ బీ అడంగల్, లీజ్ అగ్రిమెంట్ కాపీ, వీఆర్వో నుంచి పొందిన సర్టిఫికెట్ ఆఫ్ కల్చర్ లతో ఆర్బీకేల్లోని మత్స్య సహాయకులు లేదా మత్స్య అభివృద్ధి అధికారిని సంప్రదించాలి. వివరాలను నమోదు చేయించుకుని విద్యుత్ రాయితీకి అర్హత పొందాలి. ఇవన్నీ చేయించుకోవడం రైతుకు తలకుమించిన భారంగా మారింది. ఆక్వాజోన్ పరిధిలో లేకుంటే ఇక ఆ రైతుకు ఎలాంటి రాయితీలు అందడం లేదు.

• గిట్టుబాటు కాని మద్దతు ధర

రొయ్యల రైతులను ఆదుకునేందుకు ఇటీవల ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. 100 కౌంటు కిలో రొయ్యల సాగుకు రూ.270 ఖర్చవుతుంటే, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతుధర కిలోకు రూ.210గా ఉంది. అంటే రైతులు కిలోకు రూ.60 నష్టపోవాల్సి వస్తోంది. తగ్గించిన ధరకు కూడా వ్యాపారులు చుర్గ్గా కొనుగోలు చేయడం లేదు. దీంతో ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 100 కౌంట్ రొయ్యలకు ప్రభుత్వం మొదట రూ.240 మద్దతు ధర ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వ్యాపారులు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో మద్దతు ధరను తాజాగా కిలోకు రూ.210కి తగ్గించారు. దీంతో రైతులు మరింత నష్టపోవాల్సి వస్తోంది. గత ఎన్నికల్లో జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. ఆక్వాసాగు చేసే ప్రతి మండలంలో శీతల గిడ్డంగులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ఇంత వరకు నెరవేరలేదు. మార్కెట్లో ధర లేకపోయినా శీతల గిడ్డంగులు లేక రైతులు వెంటనే రొయ్యలు అమ్ముకోవాల్సి రావడం తీవ్ర నష్టాలకు దారితీస్తోంది. దాణా ధరల నియంత్రణకు ఇటీవల సీఎం జగన్ రెడ్డి, తయారీదారులతో సమావేశం నిర్వహించారు. ఏదో కంటి తుడుపుగా దాణా ధర కిలోకు రూ.2.88 తగ్గించినట్టు ప్రకటించారు. ఆచరణలో అది కూడా అమలు కావడం లేదు.

- janasena Troop

మొదటి పేజీ తరువాయి

మొత్తంగా అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన విపత్తు ప్రాంతాల్లో సంవత్సరమైనా అలజడి తగ్గలేదు. బతుకులు మారలేదు. జీవితం ముందుకు సాగటం లేదు. అన్నమయ్య ప్రాజెక్ట్ తెగి ఏడాది పూర్తయిన సందర్భంగా వరద ముంపు ప్రాంతాలను, బాధిత కుటుంబాలను జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు శనివారం కలిశారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వం నుంచి అందిన సాయం, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల అమలు, ప్రస్తుతం వారి జీవన స్థితిగతులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఏ ఇంటికి వెళ్లినా, ఏ ప్రాంతంలో పది మందితో మాట్లాడినా మాటలకు అందని అంతులేని ఆవేదన మనసును చలింపచేసింది. సర్వం కోల్పోయి నిత్యం బాధితులు పడుతున్న నరకయాతన శ్రీ మనోహర్ గారిని కదిలించింది. సొంత జిల్లా వారికీ కనీస సహాయం చేయకుండా, అబద్ధాలతో కాలం గడుపుతున్న ఈ ముఖ్యమంత్రికి మానవత్వమే లేదు అనిపించింది.

*** ఆ ప్రాజెక్టులాగే మా బతుకులు శిథిలమయ్యాయి**

అన్నమయ్య ప్రాజెక్టు వరద ప్రభావిత గ్రామాల పర్యటనలో భాగంగా శనివారం ఉదయం మందపల్లిలో శ్రీ మనోహర్ గారు బాధితులందరితో రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి అందిన సాయం గురించి ఆరా తీశారు. మూడు నెలల్లో ఇల్లు కట్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి దానిని ఏ మాత్రం నిలబెట్టుకోలేకపోయారని, కొందరి అకౌంట్లో రూ.20 వేలు వేసి చేతులు దులుపుకున్నారని బాధితులు వాపోయారు. రైతులంతా ఇసుక తోలుకున్నామని, కనీసం ప్రాజెక్టు కట్ట పునర్నిర్మిస్తే వ్యవసాయం చేసుకోవడానికి అనువుగా ఉంటుందని, దాన్ని కూడా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు తెగిపోయిన 15 రోజుల తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి పర్యటనకు రూ.2 కోట్లు ఖర్చు పెట్టారని, గ్రామంలో నాలుగు సెకన్లు కూడా లేకుండా ముఖ్యమంత్రి వెళ్లిపోయారని చెప్పారు. బాధితులు శ్రీ మనోహర్ గారి ముందు చెప్పిన మరికొన్ని విషయాలు ఇలా.....

* 10 కేజీల బియ్యం, కేజీ ఎర్రగడ్డలు మాత్రమే ప్రభుత్వం ఇచ్చింది. అది కూడా దాతలు ముందుకు వచ్చి స్పందించిన తర్వాత, జనసేన పార్టీ సాయం అందించిన తర్వాత మాత్రమే ప్రభుత్వ సాయం మాకు అందింది. తర్వాత పరిహారం అందించడంలో, సాయం చేయడంలో ఎవరూ పట్టించుకున్న దాఖలాలు లేవు.

* కరెంటు బిల్లులను నిలుపుదల చేయలేదు. ఉపాధి హామీ పనులు ఏ మాత్రం చూపలేదు. కూలి పనులు చేసుకునే వారి బతుకులు కూలిపోయాయి. కూలి పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దాతలు ఇచ్చిన సాయం కూడా పక్కదారి పట్టించడానికి అధికారులు ప్రయత్నించారు. ఏడాదికాలంగా దాతలు సహాయం చేస్తున్న నిత్యావసరాలు, బియ్యంతోనే కాలం గడుపుతున్నాం. కోనసీమ లాగా మూడు పంటలు పండే మా పొలాల్లో ఇప్పుడు ఇసుక మేటలు కనిపిస్తున్నాయి.

* ఇటుగా వచ్చిన ఎమ్మెల్యేను, జడ్పీ ఛైర్మన్ ను కలిసినా మాకు ఏ మాత్రం న్యాయం జరగలేదు. కనీసం మా గ్రామాలకు రాకుండా తిరుగుతున్నారు. లెక్కాపత్రం లేకుండా పరిహారం ఇచ్చామని చెప్తున్నారు. తడిచిన ధాన్యం తీసుకుంటామని చెప్పారు. దానికి అతీగతి లేదు. పంట రుణాల మాఫీ ప్రసక్తే లేదు. ఇళ్ల నిర్మాణం గురించి అడుగుతుంటే బెదిరింపులు చేస్తున్నారు.

* పరిహారం గురించి గట్టిగా అడుగుతుంటే, ప్రాజెక్టుకు పటిష్టంగా కరకట్ట నిర్మించాలని డిమాండ్ చేస్తుంటే ఊరు వదిలి వెళ్ళిపోమంటున్నారు. మా సొంత ఊరు, ఇల్లు వదిలి ఎక్కడికి వెళ్ళిపోవాలి. పటిష్టమైన కరకట్ట కడితే మాకు వ్యవసాయం చేసుకునేందుకు అనువుగా ఉంటుంది. అది చేయాల్సిన అధికారులు మమ్మల్ని ఊరు వదిలి వెళ్లిపొమ్మనడానికి ఏ హక్కు ఉంది..?

* మా బతుకులను ఎడారి చేసింది రాజకీయ నాయకులే. ప్రాజెక్టు తెగిపోయిన తర్వాత మా ఊరు వచ్చిన ముఖ్యమంత్రి 4 నిమిషాల 40 సెకండ్లు ఉన్నారు. ఒక్కరిని కూడా కలవలేదు. బాధితులు సర్వం కోల్పోయిన దుఃఖంలో ఉంటే ఆయన చిరునవ్వు నవ్వుతూ చెయ్యి ఊపుకొని వెళ్లిపోయారు.

* ఇసుకలో కూరుకుపోయిన వ్యవసాయ బోర్లు బయటకు తీసేందుకు రూ.15 వేలు ఖర్చు అవుతోంది. విద్యుత్ లైన్లు అంతంత మాత్రంగానే వేశారు. ట్రాన్స్ఫార్మర్లు పెట్టి రైతుల వద్ద కొందరు లంచం డిమాండ్ చేస్తున్నారు. ఆపదలో ఉన్నాం డబ్బులు అడగకూడదు అన్న కనీస జ్ఞానం కూడా లేదు.

*** ఉద్యోగం లేదు.. పింఛను అందదు**

ప్రాజెక్టు తెగిపోయిన వరద విపత్తులో మృతి చెందిన శ్రీ ఎం. శంకరయ్య కుటుంబంతో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడారు. మృతుడు శంకరయ్య కొడుకు బాక్సింగ్లో జాతీయస్థాయి ఛాంపియన్ అయినప్పటికీ,

* మీ వేదన తీరనిది... మీకు తోడుగా నిలుస్తాం

అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయిన దుర్ఘటనలో ఉమ్మడి కుటుంబానికి చెందిన మొత్తం 9 మంది మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆ కుటుంబంలో మిగిలిన శ్రీ కొరపాటి రామమూర్తి, చెన్నమ్మ దంపతులను శ్రీ మనోహర్ గారు కలిశారు. వరద సమయంలో కార్తీక మాస పూజలో భాగంగా బలేశ్వర స్వామి ఆలయంలో ఉన్న కుటుంబంలోని తొమ్మిది మంది వరద నీటిలో కొట్టుకుపోయి మృతి చెందిన విషాదం మర్చిపోలేమన్నారు. ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్న రామమూర్తి దంపతులకు కనీసం బ్రతికేందుకు కూడా ఒక దారి లేకపోవడం మనోహర్ గారిని కదిలించింది. ప్రభుత్వం నుంచి అందిన సాయం ఏ మాత్రం దారి చూపలేకపోయిందని, మొత్తం ఉమ్మడి కుటుంబం చిన్నాభిన్నం అయ్యిందంటూ చెమర్చిన కళ్ళతో శ్రీ మనోహర్ గారికి ఇంటి పరిస్థితిని శ్రీ రామమూర్తి వివరించారు. మీకు కలిగిన వేదన తీరనిది అని, కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని చెబుతూ, పార్టీ నుంచి రూ.50 వేల ఆర్థిక సహాయం వారికి అందజేశారు. జనసేన పార్టీ మానవత్వంతో స్పందించి, అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు.

*** సర్వం కోల్పోయాం.. సాయం అంతంత మాత్రమే**

వరదల్లో మేము సర్వం కోల్పోయామని శ్రీ మనోహర్ గారికి శ్రీమతి పసుపులేటి వెంకటసుబ్బమ్మ కన్నీళ్లతో చెప్పింది. ఇంట్లో ఉన్న వస్తువులతో సహా బంగారం, 10 పాడి పశువులు కొట్టుకుపోయాయని, ప్రభుత్వం మాత్రం కేవలం రూ. 45 వేలు ఇచ్చి చేతులు దులుపుకుందని చెప్పింది. వరదలో సర్వం కోల్పోయామని అధికారులకు చెప్పినా కేవలం తూతూ మంత్రంగానే సాయం అందించారని వాపోయింది. బీటెక్ చదువుతున్న కొడుకుకు కనీసం ఫీజులు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నామని చెప్పింది.

*** కలల ఇల్లు కూలిపోయింది**

2013లో ఎంతో ఇష్టపడి, సుమారు రూ. 25 లక్షలు ఖర్చుపెట్టి కట్టుకున్న ఇల్లు వరదల్లో మునిగిపోయిందని బాధితులు వాపోయారు. శ్రీ తిరుమలశెట్టి వెంకటసుబ్బయ్య కువైట్ వెళ్లి దాచుకున్న డబ్బుతో కట్టుకున్న ఇంటిని కళ్ళ ముందే నీరు మింగేసింది. శిథిలాల్లో ఉన్న ఇంటిని చూస్తే గుండె బరువెక్కుతోంది అంటూ బాధితులు శ్రీ మనోహర్ గారి ముందు ఆవేదన చెందారు. ఇసుకలో కూరుకుపోయిన ఇంటి శిథిలాలు సైతం తరలించుకోలేని పరిస్థితి ఉందని, ఏ ప్రభుత్వాధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని చెప్పారు.

* వేలాది మందిని రక్షించిన లస్కర్ కు దిక్కు లేదు

అన్నమయ్య ప్రాజెక్టు లస్కర్ గా పనిచేస్తూ, అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోతుందన్న విషయాన్ని గ్రహించి వేలాదిమంది గ్రామస్తులను ఫోన్ ద్వారా అప్రమత్తం చేసిన తోగూరుపేటకు చెందిన శ్రీ పర్ల రామయ్య పరిస్థితి చెప్పక్కర్లేదు. 30 సంవత్సరాలకు పైగా కష్టపడి లస్కర్ గా రిటైర్ అయిన రామయ్య దాచుకున్న మొత్తం డబ్బు వరదల్లో కొట్టుకుపోయింది. 60 ఆవులు, రూ. 40 లక్షలకు పైగా ఆస్తి నష్టం వచ్చింది. రిటైర్ అయిన తర్వాత ఇటీవల రోడ్డు ప్రమాదం జరగడంతో దాచుకున్న కొద్ది మొత్తం కూడా ఆసుపత్రి ఖర్చులకు వెళ్ళిపోయింది. కనీసం ప్రభుత్వం నుంచి వచ్చిన సాయం ఏదీ లేదు అంటూ, వేలాదిమందిని రక్షించిన రామయ్య తన పరిస్థితి చెబుతూ శ్రీ మనోహర్ గారి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. ఆ ప్రాంత రైతులు శ్రీ కేశవరాజు, శ్రీ వెంకటేశ్వర్లు తమ బాధలు తెలిపారు.

హక్కులను సాధించుకుంటాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారు కూడా బాధితులకు అండగా నిలబడటంలో ముందు ఉంటారు" అని శ్రీ మనోహర్ గారు చెప్పారు.



నారీస్వరం

# సంక్షోభం దిశగా ఆంధ్రప్రదేశ్

ఒక రాష్ట్ర మనుగడకు, కార్యకలాపాల నిర్వహణకు, ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాల అమలు కొరకు ప్రతి వ్యవస్థ అనుసంధానం అయి నడిపించే ఆర్థిక వ్యవస్థ పరిస్థితి అధ్వాన్నంగా తయారయింది. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్ అధికంగా అప్పులు చేస్తున్నది. సేవా రంగం ద్వారా వచ్చే ఆదాయం ప్రస్తుత ఆర్థిక అవసరాలను తీర్చే స్థితిలో లేదు. బడ్జెట్ ప్రకటించేటప్పుడు 2022 -23 ఆర్థిక సంవత్సరానికి 48 వేల కోట్లు రుణం సమీకరించాలని నిర్ణయించి, ఆ మొత్తాన్ని 6 నెలల్లోనే తెచ్చుకున్న ఘనత మన రాష్ట్రానిది. ప్రతి పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వం చెపుతున్నా ఇది సాక్షాత్తు కాగ్ ఇచ్చిన నివేదిక.

ఒక ఆర్థిక సంవత్సరంలో చేయాల్సిన అప్పును 6 నెలల్లో తెచ్చారు ఇంకో 6 నెలల అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అడగటం, లేదా వేరే దారిలో అప్పులు తేవడం తప్ప వేరే గత్యంతరం లేదు. అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించాలి కానీ అప్పులు కుప్పలుగా చేసి ఆర్థిక పరిస్థితిని పతనానికి చేర్చి చరిత్ర సృష్టిస్తున్నది. కేంద్రం నుండి వచ్చే ఆదాయపు వాటా, మన రాష్ట్రం నుండి వచ్చే ఆదాయం, నిరంతర ప్రహసనంగా అప్పులు, ఆదాయం పెంచుకునేందుకు ఎన్నో రకాల పన్నులు వేయటం, అన్ని రాష్ట్రాల తో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లోనే డీజిల్, పెట్రోలు ధరలు ఎక్కువ, విద్యుత్ చార్జీలు, భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు, మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయం గురించి ప్రత్యేకంగా చెప్పే అవసరం లేదు. ఆదాయం తగ్గుతుందని ఆదాయం పెంచేందుకు పన్నులు పెంచుతున్నామని నేరుగానే జీవోలు విడుదల చేస్తున్నారు అధికారులు ఎన్ని దారులు ఉంటే అన్ని విధాలుగా ఆదాయం రాబట్టుకొనే ప్రయత్నం ఓ పక్క చేస్తూనే ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తున్నారు. ఆర్బీఐకి అజమాయిషీ లేకుండా చేసే అప్పులు లెక్క లేవు ఎక్కడ దొరికితే అక్కడ అప్పులు తేవటం, వడ్డీ రేటు గురించి కూడా పట్టింపు లేదు. నవ్వి పోదురు గాని నాకేటి సిగ్గూ అన్నట్లు అప్పులు విషయంలో ప్రభుత్వ తీరు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న అప్పుల వల్ల ఆర్థిక వ్యవస్థ తో పాటు రాష్ట్రమే దివాలా తీసే పరిస్థితి లోకి వెళ్ళిపోతుంది. 6 నెలల్లో 29 వేల కోట్ల రూపాయల అప్పు చేశారంటే అది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సూచిస్తుంది. ఇంత పెద్ద మొత్తంలో అప్పులు తెచ్చి చేసిన అభివృద్ధి ఏమైనా ఉందా అంటే ఆనవాలు కూడా కనపడదు. సంక్షేమ పథకాల పేరుతో ఖాతాలోకి వేసారా అంటే అంత పెద్ద మొత్తం వేసిన పథకం లేదు. అవి కూడా వందల కోట్లలోనే లావాదేవీలు జరిగాయి.

రవాణా వ్యవస్థ రోడ్లు వేసింది లేదు, 3 రాజధానులు అని నోటి తో చెప్తున్న వాటి కొరకు ఏదైనా అభివృద్ధి చేసారా అంటే అదీ లేదు. నోటితో చెప్పి నొసటి తో వెక్కిరించినట్లు ఉంది అభివృద్ధి అనేది. రాష్ట్రాన్ని అప్పుల్లో నింపేయటమే పనిగా పెట్టుకున్నట్లుంది ముంచడమే కాదు ఆస్తుల్ని అడ్డంగా అమ్మేయడానికి బిల్డ్ ఏపీ అని ప్రోగ్రాం పేరు పెట్టి బారో ఏపీ ప్రోగ్రాం ప్రజా ఉపయోగంలో ఉన్న ఆస్తులన్నీ అమ్మడానికి వరుసగా ఏర్పాట్లు చేసుకుంటుంది. కోర్టుల్లో కేసులు ఉన్నా ఎవరైతే మాకేంటి అనుకునే ప్రభుత్వం అమ్మక మానదు. అంటే ఆస్తులు అమ్మేసి అప్పులు మిగల్చబోతున్నారు. సంపద లేని అప్పుల కుప్ప రాష్ట్రంగా ఏపీ మిగలబోతోంది. దాని పర్యవసానం రాష్ట్రం దివాలా తీయటమే. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ ఎప్పుడూ వివాదంగానే ఉంటుంది. లెక్కల వివరణ సరిగా లేదని కాగ్ చెప్తుంది, ప్రభుత్వం ఈ విషయం పై మాట్లాడదు వేల కోట్ల నిధుల సేకరణ, ఖర్చు పై ఎలాంటి వివరణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వదు. ఎవరు ప్రశ్నించినా సమాధానం ఉండదు పైగా జవాబు చెప్పకుండా వ్యక్తిగత దూషణలు. కానీ కాగ్ ఇచ్చే నివేదికలోని లెక్కలు అబద్ధం కాదు పూర్తి వాస్తవాలు. అవసరానికి మించి అప్పులు, ఆదాయాన్ని మించిన ఖర్చులు ఎప్పుడూ ప్రమాదమే.

- team Naareeswaram

## గుంతకల్ – సచివాలయాల నందు జగనన్న కాలనీలు, టిడ్కో ఇల్లా పురోగతిపై సామాజిక పరిశీలన

గుంతకల్ ( జనస్వరం ) : నిరుపేదలకు ఇస్తానన్న జగనన్న ఇల్లు రెడీ కాకపోవడంతో సచివాలయానికి మామిడి తోరణాలు కట్టి వినూత్న నిరసన చేసిన గుంతకల్ జనసేన నాయకులు. 2022 జూన్ చివరి కల్లా మొదటి విడతలో భాగంగా ఇల్లు లేని 18 లక్షల 62 వేలు నిరుపేద లబ్ధిదారులకు ఇల్లు కట్టి మామిడి తోరణాలతో అరటి పిలకలతో దేవుని పటంతో గృహప్రవేశం చేయిస్తానన్న ముఖ్యమంత్రి కనీసం 10 శాతం ఇల్లులు కూడా పూర్తి చేయలేదు, కావున అదే మామిడాకులు సచివాలయాల దగ్గర ప్రదర్శించి నిరసన వ్యక్తం చేసిన జనసేన పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో భాగంగా గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ



నాయకులు, అనంతపురం జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ సచివాలయం సిబ్బందితో మాట్లాడుతూ ఎంతమంది లబ్ధిదారులు ఇల్లు పూర్తి అయ్యింది, ఎంతమంది ఇళ్లకు మామిడాకులు కట్టారు ఇంకా ఎంతమంది ఇల్లు పెండింగ్లో ఉన్నాయి, గౌరవ ముఖ్యమంత్రి ఇచ్చిన గడువు ముగిసిన 5 నెలలు కావస్తున్నా, హామీ ఇచ్చిన ఇళ్లల్లో కనీసం 10 శాతం పనులు కూడా జరగలేదు, జనసేన పార్టీ సామాజిక పరిశీలనలో భాగంగా జగనన్న కాలనీలు మరియు టిట్కో ఇల్లా పురోగతి పై పూర్తి వివరాలు ఇవ్వాలని కోరగా, అధికారులు ప్రస్తుతం సమాచారం లేదని చెప్పడంతో రేపటికల్లా ఇవ్వాలని సచివాలయం సిబ్బందితో ఘాటుగా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండి శేఖర్, జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, చిరంజీవి యువత అధ్యక్షులు పాండు కుమార్ వీర మహిళలు బండి చంద్రకళ, ఈరమ్మ, లక్ష్మీదేవి, పల్లవి క్రియాశీలక సభ్యులు పామయ్య, రామకృష్ణ, మంజు, రమేష్ రాజ్, అమర్, ఎం.వెంకటేష్, సత్తి, చికెన్ మధు, లారెన్స్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెంటు భూమి పథకంలో "0" మార్కులు కొట్టేసిన స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్

**– వెలగలేరులో కేటాయించిన ప్లాట్లు పోలవరం బుడమేరు ముంపు గురయ్యే ప్రాంతం**
**– ఇళ్ల నిర్మాణ పథకం వైసీపీ రాష్ట్ర ప్రభుత్వ పథకం కాదు ఇది పీఎంఏవై కేంద్ర ప్రభుత్వ పథకమే.**
**– టిడ్కో ఇళ్ళు ఎప్పటికీ పూర్తి చేస్తారు ?**
**– విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కేటాయించిన 10468 ఇళ్లకు గాను కేవలం 74 ఇల్లు మాత్రమే ఈ సంవత్సరం చివరికి పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్న గొప్ప ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కు మార్కులు సున్నా అనడంలో సందేహం ఏమన్నా ఉందా?**



**విజయవాడ, (జనస్వరం)** : జగనన్న ఇల్లు పేదల కన్నీళ్లు, జగనన్న మోసం సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సర్కిల్ 1 కార్యాలయంలో జోనల్ కమిషనర్ సుధాకర్ ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్న పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్. అనంతరం మహేష్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి సెంటు భూమి పథకం కింద కేటాయించిన ఇల్లు 10468, ఇప్పటివరకు లబ్ధిదారులకు చూపించిన ప్లాట్లు 2083, లబ్ధిదారులకు చూపించని కేటాయించని ప్లాట్లు 8385. డిసెంబర్. 31. 2022 నాటికి కేటాయించిన 2083 పట్టాలలో వెలగలేరులో 74 ఇల్లు మాత్రమే పూర్తి చేయించి లబ్ధిదారులకు అందజేయాలనే టార్గెట్ పెట్టుకున్నారని అధికారులు తెలియజేస్తున్నారని , విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కేటాయించిన 10468 ఇళ్లకు గాను కేవలం 74 ఇల్లు మాత్రమే ఈ సంవత్సరం చివరికి పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలుకుతున్న గొప్ప ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కు మార్కులు సున్నా అనడంలో సందేహం ఏమన్నా ఉందా?అని దండుకోవడం దాచుకోవడం అవినీతి మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజలకు కేటాయించిన టిడ్కో ఇళ్లను అందజేయడం మీద సెంటు భూమి పథకం కింద ప్లాట్లు చూపించడం పై ఏమాత్రం శ్రద్ధ లేదన్నారు. ఇటువంటి పనికిమాలిన ఎమ్మెల్యే పశ్చిమ నియోజకవర్గానికి అవసరం లేదన్నారు. టిడ్కో ఇళ్ళు ఎప్పటికీ పూర్తి చేస్తామో స్పష్టంగా తెలియజేయలేమని చెబుతున్నారని, ఇళ్ల నిర్మాణ పథకం YSRCP రాష్ట్ర ప్రభుత్వ పథకం కాదని, ఇది PMAY కేంద్ర ప్రభుత్వ పథకమేనని,లబ్దిదారునికి 180000 రూపాయలు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని, 35000 డ్వాక్రా రుణం ద్వారా లబ్ధిదారునికి ఇప్పించి అక్కడినుంచి కాంట్రాక్టర్ కి మళ్ళీస్తారని , 215000 కాంట్రాక్టర్ కి చెల్లిస్తే 4 పిల్లర్స్ తో ప్లాస్టింగ్ లేని గోడలతో స్లాబ్ వేసి అందజేస్తారని, ఇదంతా పేద ప్రజల రక్తాన్ని జలగన్న పీల్చే పథకం అని ఇది కేవలం కాంట్రాక్టర్ల కోసం వైఎస్సార్సీపీ ఎంపీ ఎమ్మెల్యే మంత్రులకు వేలకోట్లు దోచి పెట్టేందుకేనని ఈ పథకమని , పేదలందరికీ ఇళ్లు స్కీము పెద్ద స్కామని, భూములు కొనుగోలు చదును మార్కింగ్ మెటీరియల్ అమ్మకాలు అన్ని సిఎం జగన్మోహన్ రెడ్డి గారికి లబ్ధి చేకూర్చేవ ని, ఈ పథకం కింద ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయలను జగన్మోహన్ రెడ్డి దోచుకున్నారన్నారని, 7 లక్షల రూపాయల పైచిలుకు నిర్మాణవేయమయ్యే సెంటు భూమిలో 1,80,000 తో నిర్మాణం ఏ విధంగా చేస్తారని, అప్పులు తీర్చలేక రాబోయే 20 సంవత్సరాలు వరకు పేద సామాన్యుల ఈ సెంటు భూమి పథకంలో కూరుకుపోయి జీవితాలు వ్యర్థం చేసుకుంటారని, నిర్మాణానికి అదనంగా జగన్ ప్రభుత్వం సామాన్యుల వద్ద నుంచి విద్యుత్ వాటర్ కనెక్షన్లు కావాలంటే లబ్ధిదారు డబ్బులు అదనంగా చెల్లించాల్సిందేనని , ఇంటి నిర్మాణంతో వాటికి సంబంధం లేదని, ఇదంతా పచ్చి మోసం అన్నారు.

గత రెండు రోజుల నుంచి విజయవాడ నగరానికి సంబంధించి టిడ్కో ఇల్లు జగనన్న కాలనీలను సందర్శించామని ఇందులో ఎన్నో అవినీతి వాస్తవాలు అధికార పార్టీ గురించి బహిర్గతం అయ్యాయని గత ప్రభుత్వ హయాంలో 70 నుంచి 90 శాతం పూర్తయిన జక్కంపూడిలోని టిడ్కో గృహ సముదాయం నేటికీ అందజేయలేదని లబ్ధిదారులందరినీ సెంటు భూమి పథకానికి మళ్ళించి టిడ్కో గృహాలను అమ్ముకొని వేల కోట్ల రూపాయల సంపాదించుకునే కుట్టని ఇందులో దాగుందని అదేవిధంగా వెలగలేరు లో ఇచ్చిన లేఅవుట్ ఒక పక్కన బుడమేరు మరొక పక్కన పోలవరం కాలవల మధ్య ఉందని ఇది ఎప్పుడైనా ముంపుకి గురయ్యే ప్రాంతమని ఇక్కడ మౌలిక వసతులు ఏ మాత్రం లేవని, ఈల్లప్రోలు ,వెదురు పావులూరు జగనన్న లేఔట్ లో ఇంతవరకు ప్రారంభం కాలేదని స్థానిక ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్, పొట్నూరి శ్రీనివాసరావు, కొరగంజి రమణ, షేక్ అమీర్ భాష లతోపాటు నాయుకులు స్టాలిన్ శంకర్, వెన్నా శివ శంకర్, శ్రీదేవి, జగదీష్, పవన్ కళ్యాణ్ ,అధి, రాళ్లపూడి గోవింద్, చెవుల శ్రీనివాస్, పోతిన యుగంధర్, రేఖపల్లి శ్రీను, పుల్లారావు ,పిళ్ళా శ్రీకాంత్ సాయి ,నాగూర్ తదితరులు పాల్గొన్నారు.




## చేజర్ల మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు ( జనస్వరం )** : బాలల దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ గారి ఆదేశాల మేరకు చేజర్ల మండలంలోని నడిగడ్డ అగ్రహారం ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చేజర్ల మండల జనసేన పార్టీ ఇంచార్జ్ బండి అనిల్ రాయల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలని, విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కనకం హరీష్, అభిలాష రాయల్, శివాజీ, ఆదర్శ్ రాయల్, శశివర్ధన్ నాయుడు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళు గురించి ఆరా తీసిన వజ్రకరూరు జనసేన నాయకులు



**ఉరవకొండ ( జనస్వరం )** : జగనన్న కాలనీలలో క్షేత్రస్థాయిలో జరిగిన పనితీరుకు, సచివాలయ సిబ్బంది చూపే లెక్కలకు ఏమాత్రం పొంతన ఏమాత్రం లేదని వజ్రకరూరు మండల అధ్యక్షుడు కేశవ్ అచ్చానాల పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వజ్రకరూరు మండలం లోని కొన్ని పంచాయతీలోని సచివాలయాలకి వెళ్లి సదరు గ్రామంలో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు, ఎంపిక అనుసరించిన విధానాలు ఏమిటి, ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత మేరకు బిల్లులు మంజూరు చేశారు వంటి విషయాలను సచివాలయ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కాని వారు చెప్పిన వాటికి అక్కడ ఉన్నవాటికి ఎటువంటి పొంతన లేదు అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు హరిశంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శులు అంజినేయులు, గణేష్, సంయుక్త కార్యదర్శి జగదీష్ ఈతర మండల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## గ్రామ సమీపన కొండగుట్టలో లబ్ధిదారులకు జగనన్న ఇళ్ళు : లాయర్ జయరాం రెడ్డి



**అనంతపురం ( జనస్వరం )** : అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో... ఆదివారం 13వ తారీఖున మూడు జగనన్న కాలనీలు... చిన్మయ నగర్, బుక్కరాయసముద్రం మరియు ఉప్పరపల్లి జగనన్న కాలనీలు సందర్శించి లబ్ధిదారుల బాగోగులు తెలుసుకోవడం జరిగింది. చిన్మయ నగర్ నందు టిడ్కో గృహాల సందర్శన, అనంతపురం పట్టణ సమీపాన చిన్మయి చిన్మయి నగర్ లో... గత కొన్ని సంవత్సరాలుగా లబ్ధిదారులకు టీడ్కో ఇల్లు ఇవ్వకుండా మనోవేదనకు గురి చేస్తున్నారు. ప్రజా సంపదను వేలకోట్లు దుర్వినియోగం చేస్తున్నారు. బుక్కరాయసముద్రం జగనన్న కాలనీ బుక్కరాయసముద్రం గ్రామ సమీపన కొండగుట్టలో లబ్ధిదారులకు 1600 ఇండ్లు కేటాయించి కనీస సౌకర్యాలు నీరు, రహదారులు ఏర్పాటు చేయలేదు ప్రభుత్వం ఇచ్చే 1,80,000 సరిపోక ప్రజల అప్పులు చేసి గృహాలు నిర్మించుకోవలసిన పరిస్థితి కల్పించారు. నిరుపేదల దగ్గర డబ్బులు లేక కనీసం ఇంతవరకు 10 గృహాలు కూడా పూర్తిగా నిర్మించుకోలేకపోతున్నారు. ఉప్పరపల్లి దగ్గర జగనన్న కాలనీ : అనంతపురం చెరువు ముంపు ప్రాంతంలో లబ్ధిదారులకు గృహాలు కేటాయించడం వల్ల కాలనీలో నీళ్లు నిలిచి, పునాదులు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఇస్తున్న 1,80,000 రూపాయలు సరిపోవట్లేదు. భవిష్యత్తులో వర్షాలు అధికంగా వస్తే ఈ ప్రాంతం నీట మునిగిపోతుంది. జగనన్న నిరుపేదలకు మీరు ఇస్తున్న ఇల్లు ఇంకా ఎన్ని సంవత్సరాలకు పూర్తి చేసి ఇస్తారు? స్పష్టంగా లబ్ధిదారులకు చెప్పవలసిందిగా జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, అనంతపురం జిల్లా ఐటీ వింగ్ సభ్యులు గిరి ప్రసాద్ , మెరుగు శ్రీనివాసులు, భవాని నగర్ మంజునాథ్, వెంకటాద్రి నాయక్, దుర్గాప్రసాద్, నారా నాయక్, రవి నాయక్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో జరిగిన పనితీరుకు, అధికారులు చెప్పిన లెక్కలకు పొంతన



**మడకశిర ( జనస్వరం )** : జగనన్న కాలనీలలో క్షేత్రస్థాయిలో జరిగిన పనితీరుకు హౌసింగ్ డిపార్ట్మెంట్ మున్సిపాలిటీ కార్యాలయం, సచివాలయ సిబ్బంది ఉన్నత అధికారులు వారు చెప్పిన విధానాలకు కానీ చూపే లెక్కలకు ఏమాత్రం పొంతన లేదని మండల అధ్యక్షుడు శివాజీ అన్నారు. జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో సోషల్ ఆడిట్లో భాగంగా మడకశిర నియోజక వర్గం మున్సిపాలిటీ పరిధిలో కార్యాలయాలకు వెళ్లి గృహాలు మంజూరు అయ్యాయిఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు, ఎంపిక అనుసరించిన విధానాలు ఏమిటి, ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత మేరకు బిల్లులు మంజూరు చేశారు వంటి విషయాలను సచివాలయ సిబ్బందిని ఉన్నత అధికారులలతో అడిగి వాళ్ళు చెప్పిన మాటలు ఎక్కడ పొంతన లేదు. ఈ కార్యక్రమంలో మడకశిర మండల అధ్యక్షుడు T.A శివాజీ. హనుమంతు. రాము. పవన్ కళ్యాణ్. హరి. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## దళిత భూములు అక్రమంగా కబ్జా చేసిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



**తూర్పుగోదావరి ( జనస్వరం )** : కాజులూరు మండలం, పల్లెపాలెం గ్రామంలో వెంకట సుబ్బారెడ్డి గారి 35.94 ఎకరాల ల్యాండ్ సీలింగ్ భూమిని గవర్నమెంట్ కు డిక్లర్ చేయడం జరిగింది. దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే సమయంలో ప్రస్తుత వైస్సార్సీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తన అధికార మదంతో ప్రభుత్వానికి చెందవలసిన దళితుల భూములను మరియు భూమి యజమానులను బెదిరించి, అక్రమంగా తన భార్య మరియు బంధువులు పేర తప్పుడు కాగితాలు సృష్టించి భూమిని దర్జాగా కబ్జా చేశారు. దీనిపై కాకినాడ కలెక్టర్ కు పిర్యాదు చేసిన మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ మరియు జనసేన ఇంఛార్జిలు, నాయకులు. తక్షణమే వీటిపై చర్య చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కలెక్టర్ విచారణకు సిద్ధమా? తోట త్రిమూర్తులుకు వేగుళ్ళ లీలాకృష్ణ సవాల్



**మండపేట ( జనస్వరం )** : తోట త్రిమూర్తులు భూ కబ్జా వ్యవహారంలో కలెక్టర్ విచారణకు సిద్ధంగా ఉన్నారా అంటూ మండపేట జనసేన ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ ప్రతి సవాల్ విసిరారు. మండపేట బాబు & బాబు కన్వర్షన్ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేగుళ్ళ లీలాకృష్ణ మాట్లాడుతూ భూములు కొన్నట్లు ధ్రువీకరణ చూపిస్తున్న తోట తాను ఆయనపై చేసిన ఆరోపణలకు జవాబు చెప్పగలరా అంటూ నిలదీశారు. కోర్ట్ కేసు ఉపసంహరణ చేసి కలెక్టర్ విచారణకు సిద్ధంగా ఉన్నానని తోట చెప్పారని దీనికి కట్టుబడి ముందు కేసు ఉపసంహరణ చేయాలని డిమాండ్ చేసారు. ఆయనే ప్రభుత్వంలో ఉన్నారని తక్షణమే దీనిపై విచారణ కమిషన్ నీయమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ వద్ద ఎప్పుడు విచారణ అంటే తాము అప్పుడు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. తాను సమాచారం హక్కు ద్వారా తోట వివరాలు కోరుతున్న మాట వాస్తవమే నని పేర్కొన్నారు. రామచంద్రపురంలో ఆర్ టిసి కాంప్లెక్స్ స్థలం కాజేశారని ఆరోపించారు. అక్కడ రహదారి కూడా అక్రమించారని ఇవన్నీ ఆర్ టి ద్వారానే బయట పడ్డాయని తెలిపారు. అదే రామచంద్రపురం పట్టణంలో సూర్య సినిమా హాల్ అక్రమంగా నిర్మాణం చేపట్టారని దీనిపై ప్లాన్ అడిగితే రామచంద్రపురం కమిషనర్ వివరాలు ఇవ్వడం లేదని విమర్శించారు. దీనిపై సమాచారం హక్కు చట్టం కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో టీడీపీ అధికారంలో ఉండగా కాజులూరు మండలంలోని భూ అక్రమ వ్యవహారంపై రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఫిర్యాదు చేసారని, దానిపై ఆర్ డి ఓ అక్రమాలు గుర్తిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని వాటి కాపీలు అందజేశారు. బోస్ రెవెన్యూ మంత్రిగా ఉన్నపుడు ఈ ఆర్డర్ వచ్చిందని, దీంతో తోట గత్యంతరం లేక వైసీపీలో చేరారని విమర్శించారు. కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడి కాళ్ళు వేళ్ళు పట్టుకుని వైసీపీలో చేరారని ఆరోపించారు. ఇప్పుడు భూ కబ్జా పై జనసేన తరపు ప్రశ్నిస్తే ఉల్లికిపడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికీ తాను చేసిన ఆరోపణలను రుజువు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇక తోట రాజకీయ సన్యాసంకు సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సరకుల అబ్బులు, మండపేట మండల అధ్యక్షులు కుంచె ప్రసాద్, నామాల చంద్రరావు, వాసిరెడ్డి అర్జున్, చింత దొరబాబు, మామిడాల మనోకృష్ణ, బొమ్మన సతీష్, పొలమురి విజయ్, ర్యాలీ బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ళ వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి : కేతంరెడ్డి వినోద్ రెడ్డి

**-టిడ్కో అపార్టుమెంట్లను ఖాళీగా ఉంచడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి**
**-మహిళలకు భద్రత కరువైంది**
**-వైసీపీ ప్రభుత్వం వీరికి మంచి నీళ్ళు ఇవ్వట్లేదు, మురుగు తీయట్లేదు**
**-కార్పొరేషన్ తక్షణం సదుపాయాలు కల్పించాలి**
**-టిడ్కో గృహస్తుల వెతలపై జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు ( జనస్వరం )** : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జగనన్న కాలనీల పరిస్థితి, టిడ్కో ఇళ్ళ వద్ద వసతులను జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి మూడో రోజున పరిశీలించారు. ఇక్కడ అధ్వాన్న పరిస్థితులను, మహిళల భద్రతా అంశాలను గమనించిన ఆయన ఈ ప్రాంతంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 182వ రోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని 54వ డివిజన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో అపార్టుమెంట్లలో సుమారు 5వేల కుటుంబాలకు పైగా కాపురం ఉండాల్సి ఉండగా ఈ వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు ఇళ్ళు కేటాయించకపోవడంతో సందిగ్ధంలో ఉన్నారన్నారు. లోన్ అవసరం లేదంటూ కేటాయించిన ఇళ్ళలో ఇక్కడ సుమారు 200 కుటుంబాల వరకు నివసిస్తున్నారని, వారి పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని కేతంరెడ్డి తెలిపారు. ఈ కుటుంబాలకు నీరు సదుపాయం కల్పించలేదని, మురుగు తీయట్లేదని దీంతో తీవ్ర అవస్థులు పడుతున్నారని అన్నారు. రాత్రుళ్ళు వీధి లైట్లు కూడా ఇక్కడ లేవని, చీకట్లో ఖాళీగా ఉన్న గృహాలు అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారాయని అన్నారు. పగటి పూట కూడా మద్యం త్రాగే వారు, జూదరులు ఈ నివాసాలను అడ్డాగా మార్చుకున్నారని, పోలీసు పర్యవేక్షణ లేదని, మహిళలు భద్రంగా బ్రతలేకపోతున్నారని, ఈ ప్రాంతంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి ఇటువంటి చర్యలకు అడ్డుకట్ట వేయాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాప్తాడు నియోజకవర్గంలో జగనన్న ఇళ్ళు అవకతవకలపై ప్రశ్నించిన సాకే పవన్ కుమార్



**రాప్తాడు ( జనస్వరం )** : జగనన్న కాలనీలలో క్షేత్రస్థాయిలో జరిగిన పనితీరుని ఆరాతీసిన రాప్తాడు జనసేన ఇంచార్జ్ సాకే పవన్ కుమార్. ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసేనపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు" అనే సామాజిక పరిశీలన కార్యక్రమం చేపట్టామన్నారు. అందులో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలోని సచివాలయాలకి వెళ్లి సదరు టౌన్లో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు, ఎంపిక అనుసరించిన విధానాలు ఏమిటి, ఇప్పటివరకు లబ్ధిదారులకు ఎంత మేరకు బిల్లులు మంజూరు చేశారు వంటి విషయాలను సచివాలయ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నామన్నారు. అలాగే కోడిమి పంచాయితిలో జరిగిన అవతవకలపై అధికారులను ప్రశ్నించామని, అర్హులైన వారికి వెంటనే జగనన్న ఇళ్ళు మంజూరు చేయాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల నిర్మాణాల అవతవకలపై అధికారులకు వినతిపత్రం అందించిన వినుతాకోట



**శ్రీకాళహస్తి ( జనస్వరం )** : రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ శ్రీకాళహస్తి నియోజకవర్గ డి.ఈ శేషగిరిని కలిసి వినతిపత్రం అందించిన నియోజకవర్గ జనసేన ఇంఛార్జి మంత్రి వినుత కోటా. జనసేనాని పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు చేపట్టిన జగనన్న ఇళ్ళు, పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమం నియోజకవర్గంలో నిర్వహించి జగనన్న కాలనీలు, టిడ్కో గృహాల నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో సోషల్ ఆడిట్ చేసిన అంశాలను డి.ఈ గారికి వివరించి, అక్కడ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని, కాంట్రాక్టర్లు చేస్తున్న అవినీతి, పేద ప్రజలు ఇళ్ళ నిర్మాణానికి పడుతున్న ఇబ్బందులు, నిర్మాణ క్వాలిటీ గురించిన విషయాలు వివరించడం జరిగింది. నియోజకవర్గంలోని 4 మండలాల్లోని గృహ నిర్మాణ పురోగతి అధికారిక లెక్కలను వివరించాలని కోరడం జరిగింది. నియోజకవర్గం మొత్తానికి దాదాపు 12,000 ఇళ్లు నిర్మాణం కొరకు మంజూరు చేస్తే 150 వరకు మాత్రమే ఇళ్లు నిర్మాణం 4 మండలాలలో మరియు శ్రీకాళహస్తి మునిసిపాలిటీలో పూర్తి అయినట్లు, ఊరందూరు సమీపంలోని జగనన్న కాలనీలో 4,500 ఇళ్లకు 8 ఇళ్లు, రాజీవ్ నగర్ నవరత్నాల గుడి వద్ద ఉన్న కాలనీలో కేవలం 4 ఇళ్లు మాత్రమే పూర్తి అయినట్లు డి.ఈ గారు తెలిపారు. ముఖ్య మంత్రి గారు జూన్ కళ్ళ మొదట విడత పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించడం జరిగింది. తప్పకుండా దృష్టికి తీసుకుని వచ్చిన అన్ని అంశాలను పరిశీలించి క్షేత్ర స్థాయిలో జరిగే అవకతవకలకు సరిదిద్దుతామని తెలిపారు. వీలైనంత త్వరలో ప్రత్యేక అధికారులను ప్రతి కాలనీ దగ్గర నియమించి, పర్యవేక్షించి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామని డి.ఈ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, నాయకులు రవి కుమార్ రెడ్డి, మణికంఠ, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ల వివరాలు అందించాలని కోరిన కరప మండల జనసేన నాయకులు



**కాకినాడ ( జనస్వరం )** : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు గ్రామ సచివాలయాల్లో సోషల్ ఆడిట్ ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ కరప గ్రామ అధ్యక్షులు పెకేటి దుర్గాప్రసాద్ గారి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో సోషల్ ఆడిట్ ద్వారా జగనన్న ఇళ్ల లబ్దిదారులు వివరాలు తెలియచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, భోగిరెడ్డి గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి పేపకాయల అంజనీ పవన్ కుమార్, జిల్లెల్ల ప్రసాద్, కాకినాడ రూరల్ సోషల్ మీడియా నల్లే ప్రసన్న కుమార్, స్థానిక నాయకులు , జనసైనికులు పాల్గొన్నారు.

## మోద పంచాయతీలో జగనన్న ఇళ్ళలో అవకతవకలు : జనసేన నాయకులు

**పెనుగొండ ( జనస్వరం )** : పవన్ కళ్యాణ్ గారి పిలుపుమేరకు రెండు రోజుల జగనన్న కాలనీలో సంప్రదించడం జరిగింది. మూడో రోజు మోద పంచాయతీ సెక్రెటరీ సుధాకర్, మోధ పంచాయతీలో సర్వేనెంబర్.288-1A.2. ఎకరా.286, 1B.1. ఎకరా. వైయస్సార్ ప్రభుత్వం కాలనీకి రెండు ఎకరాల భూమిని 44. లక్షలతో 2020 లో భూమి కొని ఇంతవరకు పట్టాలు పేరుతో 1/5 సెంటు తో 7 గ్రామాలకు గాను 48 ప్లాట్ లను ఏర్పాటు చేసింది.. కానీ ఇంతవరకు ఒక ఇల్లు నిర్మాణం కూడా జరగలేదు.. మోద పంచాయతీలో సర్వేనెంబర్.345.346. లో ఎకరా 1-52 సెంట్లు. ప్రభుత్వ భూమిలో 59 ప్లాట్లగాను 52 పట్టాలు ఇచ్చినారు. ఇంతవరకు ఒక ఇంటిని కూడా నిర్మించలేదు... మోద పంచాయతి గాను మొత్తం మూడు ఎకరాల 3-52 సెంట్లు గాను.. 96 ప్లాట్లు ఏర్పాటు చేసి 96 కుటుంబాలకు ఒక ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదన్నారు.

## మంగళగిరిలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు : చిల్లపల్లి శ్రీనివాసరావు

**– రాజకీయ పార్టీల స్వేచ్ఛను హరిస్తున్న వైసిపి నేతలు**
**– జనసేన జెండా చూస్తేనే హడలెత్తుపోతున్న వైసిపి మంగళగిరి నాయకులు**
**– జగనన్న కాలనీలలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవు**
**– జనవాసానికి దూరంగా జగనన్న కాలనీలు**





**మంగళగిరి, (జనస్వరం)** : జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ పేదలందరికీ ఇల్లు పథకం కింద 28 లక్షల 30 వేల మందికి ఇల్లులు ఇస్తామని, తొలి విడతలో జూన్ 2022 నాటికి 18,63,552 గృహాలు ఇస్తామని వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చారు. ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాలు అయినా కేవలం 1,52,000 ఇల్లు మాత్రమే నిర్మించారు. జగనన్న కాలనీలకు రాష్ట్రవ్యాప్తంగా భూసేకరణకు 68 వేల 677 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ వైసీపీ ప్రభుత్వం వారు ఆ భూములు కొనుగోలు దానిలో వందల కోట్లు అవినీతి చేశారు. అలాగే మౌలిక సదుపాయాల కోసం మరో 34 వేల కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. కేవలం వైసీపీ నాయకులకు వందల కోట్లు అప్పనంగా కట్టబెట్టడం కోసమే ఈ “జగనన్న ఇల్లు – పేదలందరికీ ఇల్లు” పథకం. 12, 13, 14 తేదీల్లో ‘జగనన్న ఇళ్లు – పేదలందరికీ కన్నీళ్లు’ జనసేన సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా మంగళగిరి, ఆత్మకూరు, నవులూరు, దుగ్గిరాల గ్రామాల్లో జగనన్న కాలనీలను పరిశీలించడం జరిగింది. ఈ మూడు రోజులు పర్యటనలో భాగంగా ఆత్మకూరు జగనన్న కాలనీలో తాగునీరు సదుపాయం, సరైన రోడ్లు, రవాణా వ్యవస్థ, పాఠశాల, అంగన్వాడీ, సచివాలయం, వాలంటరీ, రక్షణ వ్యవస్థ కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవు. ప్రభుత్వం నుంచి సహకారం లేక నిర్మాణాల మధ్యలోనే నిలిచిపోయాయి, లబ్దిదారులు ప్రశ్నిస్తే అధికారులు బెదిరింపులు, కేంద్రం ఇచ్చే 1 లక్ష 80 వేలు కూడా సిమెంటు, ఐరన్ రూపంలో విడతల వారీగా ఇవ్వటం, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న లక్ష రూపాయలు కూడా ఇవ్వలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా పేదలకు ఇచ్చే ఇల్లు ఇంకా నిర్మాణ దశలోనే సగం పైగా ఉన్నాయి. సరైన నీటి వసతులు లేవు ఎటు చూసినా మురికి నీళ్ళు ఆ నీటి వల్ల చర్మ సమస్య వ్యాధులు అనారోగ్య పాలవుతున్నారు, చికిత్స చేయించుకుంటానికి వెళ్లాలన్నా 3 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి. అలాగే దుగ్గిరాల జగనన్న కాలనీ పరిస్థితి కూడా ఇదే రోడ్లన్నీ నీలమయం, బురదమయం, పాములు తిరిగే ప్రదేశంలో ప్రజలందరికీ ఇల్లులు కట్టుకోమని స్థలాలు ఇచ్చారు. నవులూరులో గత ప్రభుత్వంలోనే 80 శాతం పూర్తయిన ఇల్లు, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా మిగిలిన నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇల్లులు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం వేడుక చూస్తుంది. మంగళగిరి నియోజకవర్గంలో జగనన్న కాలనీల నిర్మాణంలో మరియు టిడ్కో గృహాల కేటాయింపులో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వారు కళ్ళు తెరిచి, లబ్ధిదారులకు రావలసిన ఇళ్లను వెంటనే కేటాయించాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని, ఖచ్చితంగా జనసేన పార్టీ తరపున ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, మంగళగిరి మండల ఉపాధ్యక్షులు బత్తినేని అంజయ్య, యర్రబాలెం గ్రామ అధ్యక్షులు సుందరయ్య, మంగళగిరి పట్టణ సీనియర్ నాయకులు ఉమామహేశ్వరరావు, మంగళగిరి పట్టణ జనసేన పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జొన్నాదుల పవన్ కుమార్, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు మేకల సాయి తదితరులు పాల్గొన్నారు.

## నాంచారపురం గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**దర్శి ( జనస్వరం )** : దర్శి నియోజకవర్గంలోని కురిచేడు మండలం నాంచారపురం గ్రామంలో రాత్రి సమయంలో కూడా గ్రామ సమస్యలను తెలుసుకుంటూ జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు వరికూటి నాగరాజు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తూ రాబోయే ఎలక్షన్లలో పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యం అన్నారు. గ్రామ పెద్దలతో యువకులతో ఆనంతరం గ్రామంలోని 50 కుటుంబాలకి కండువాలని కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ రిటైర్డ్ చీఫ్ మేనేజర్ కొల్లా హనుమంతరావు మరియు షేక్ ఇర్షాద్ గార్లు కూడా గ్రామ జనసైనికులతో మాట్లాడడం జరిగినది. కాలువ కోటేష్, కాలువ యలమంద, కాలువ నారాయణ, కాలువ సత్యం మరియు వీర మహిళలు శ్రీ మహాలక్ష్మి, సుబ్బమ్మ, రంగమ్మ, కోటమ్మ, సంజీవమ్మ గార్లు పాల్గొనడం జరిగినది.




## నిఖిల్ హత్యకు కారకులైన దోషులను వెంటనే శిక్షించాలి




**తెలంగాణ, (జనస్వరం)** : ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు అన్ని కలిసి సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నాయక్ మాట్లాడుతూ నిఖిల్ కుటుంబానికి భరోసా ఇస్తూనే నిఖిల్ మరణానికి కారకులైన వారిని శిక్షించే వరకు జనసేన విద్యార్థి విభాగం తోడుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. బలహీనవర్గాలు అయిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు అన్యాయం జరుగుతున్నప్పుడు ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ, న్యాయవ్యవస్థ గాని పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. ఈ వర్గాలని బానిస వర్గాలుగానే చూస్తున్నారని కేవలం వీరి ఓట్లు మాత్రమే రాజకీయ నాయకులకు కావాలి ప్రశ్నించే తత్వం అలవాటు లేకపోవడం ద్వారానే ఈ వర్గాలపై దాడులు జరగుతున్నాయి. ఈ కేసు విషయంలో జిల్లా స్థాయి ఎస్పీ, 5 సీఐలను పెట్టిన కానీ కేసులో ఎటువంటి పురోగతి లేకపోవడం పోలీస్ వ్యవస్థ పైన అనుమానాలు వస్తున్నాయి. అంతే కాకుండా దోషులకు రాజకీయ పలుకుబడి ఉన్నట్టుగా స్థానికులు చెపుతున్నారు. అందుకే కేసులోఎటువంటి పురోగతి లేదని మేము భావిస్తూ పోలీసువ్యవస్థ న్యాయం చేసి నిరూపించుకోవలసిన అవసరం ఉంది. అలాగే నిఖిల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని జనసేన విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సంపత్ నాయక్ భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మహేష్ పెంటల, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు వినోద్ నాయక్, నిజాం కళాశాల విద్యార్థి నాయకులు మోతిలాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేనాని ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర చేసిన ఎన్వీ రమణ



**న్యూస్ ( జనస్వరం )** : జనసేనాని పవన్ కళ్యాణ్ ఏపీకి సీయం కావాలని ఆకాంక్షిస్తూ గుంటూరు జిల్లా ఏటుకూరు గ్రామానికి చెందిన జనసైనికుడు ఎన్వీ రమణ హైదరాబాదులోని పెద్దమ్మతల్లి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ నెల 3న ఏటుకూరులోని సీతారామచంద్రస్వామి, సాయి బాబా, భజరంగబలి, అంబేద్కర్ విగ్రహాలకు పూజలు నిర్వహించి 400 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టినట్టు చెప్పారు. గురువారం పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు చేసి పవన్ కళ్యాణ్ ని కలుస్తానని తెలిపారు. మండల జనసేన అధ్యక్షులు పర్నే శివారెడ్డి, లింగస్వామి, భాస్కర్, మహేశ్, శివ తదితరులు




జనసేన PAC సభ్యులు నాగబాబు గారిని కలిసిన ఎన్వీ రమణ. నాగబాబు గారికి తను చేసిన పాదయాత్ర పూర్తి వివరాలు తెలియజేశారు. నాగబాబు గారు మాట్లాడుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ గారి దృష్టి కి సమాచారం పంపిస్తానని అన్నారు. పాద యాత్ర చేసి పూజలు నిర్వహించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వైసీపీ భూ భకాసురుల నుంచి రాష్ట్రాన్ని కాపాడండి




**బొబ్బిలి ( జనస్వరం )** : రామభద్రపురం మండల కేంద్రంలో వైసిపి నాయకులు ప్రభుత్వం భూమిని కబ్జా చేస్తున్నా.. స్థానిక అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు ఆగ్రహం వ్యక్తం చేసారు. సర్వే నెంబర్ 98/1లో గల 56 సెట్లు 1966 లో ముదడ్ల పద్మనాభం ప్రభుత్వానికి దానంగా ఇచ్చారని, గతంలో ఆ స్థలంలో వెలుగు కార్యాలయం ఉండేదని, ఇటీవల ప్రైవేట్ వ్యక్తులు జేసీబీతో కూల్చివేసి ఆక్రమించారని తెలిపారు. గత 50 సంవత్సరాల నుంచి అక్కడ కొంతమంది నివాసం వుంటున్నారు. పేదవాళ్ళని అక్కడ స్థానిక ఆక్రమార్కులు బెదిరింపులు చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రామభద్రపురం ఎం.ఆర్.ఓకి, బొబ్బిలి డివిజినల్ రెవున్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు సంచాన గంగాధర్, రామభద్రపురం మండల నాయకుడు మహంతి ధనుంజయ, మండలం జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజయనగరం జిల్లా కార్యనిర్వాన కమిటీ సభ్యులు, గారా గౌరీ శంకర్, అల్లు రమేష్, మోతీదాస్, మారడాన రవి, మామిడి దుర్గ ప్రసాద్, జన సైనికులు పోతుల శివశంకర్, చీమల సతీష్,శ్యామ్ పాల్గొన్నారు

## రైతుల భూములను కబ్జా చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే




**శ్రీకాళహస్తి ( జనస్వరం)**: రేణిగుంట మండలం, అడుసుపాలెం గ్రామంలో 50 మంది రైతుల విలువైన (ఎకరా 1 – 1.5Cr) రిజిస్ట్రేషన్ అయిన 40 ఎకరాల భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో స్థానిక ఎమ్మెల్యే కబ్జా ప్రయత్నం చేస్తున్నారని నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వినుత కోటా అన్నారు. రైతులు న్యాయం కోసం జనసేనను ఆశ్రయించారని ఆమె అన్నారు. గ్రామానికి వెళ్లి పరిశీలించి అనంతరం శ్రీకాళహస్తి ఆర్డీఓ గారిని రైతులతో కలిసి వెళ్ళి రైతుల సమస్యలను తెలియజేయడం జరిగిందని ఆమె తెలిపారు. గ్రామంలో ఎంక్వైరీ చేసి రైతుల భూములను ఆన్లైన్లో దరఖాస్తు చేసి, న్యాయం చేయాలని కోరడం జరిగింది. రైతులకు న్యాయం జరగని పక్షాన జనసేన పార్టీ రైతులతో కలిసి పోరాడుతామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు రవి కుమార్ రెడ్డి, సురేష్, గిరీష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలి



**అరకు ( జనస్వరం )** : నియోజకవర్గం బొండం పంచాయతీ సచివాలయంలో జరిగిన గ్రామసభలో గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం గళం విప్పుతూ మాట్లాడిన జనసేన పార్టీ మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాలిచ్చి నేటి వరకు ఇల్లు నిర్మించి ఇవ్వలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బోయ వాల్మీకి బెంతు, ఒరియా(బిసి )లను ప్రభుత్వం ఎస్టిగా రిజర్వేషన్ కల్పిస్తానని సామ్యూల్ ఆనంద్ కమిటీని నియమించడం ఎంతవరకు సమంజసం అని, ప్రభుత్వం తక్షణమే జీవో నెంబర్ 52 ను రద్దు చేయాలనిఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొరముట్లకు సవాల్ విసిరిన జనసేన తాతంశెట్టి నాగేంద్ర

రాజంపేట ( జనస్వరం ) : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను పావలా కళ్యాణ్ అని సంబోధిస్తున్నావే రూపాయలతో ప్రారంభమైన నీ జీవితం నేడు వందల కోట్ల రూపాయలకు ఎలా చేరిందని తాతంశెట్టి నాగేంద్ర విమర్శించారు. బుధవారం జగనన్న కాలనీల దుస్థితిని పరిశీలించడానికి నాగేంద్రతో పాటు నియోజకవర్గ జనసేన నాయకులు చిట్వేలు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా తిమ్మాయపాలెం గ్రామ పంచాయతీ గట్టుమీద పల్లెలో నీ జగనన్న కాలనీని పరిశీలించారు. అక్కడ వారు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తాను ఎమ్మెల్యేగా గెలవక ముందు ఆయన పరిస్థితి ఏందో తెలుసుకోవాలని సూచించారు. వాళ్ల పూర్వికులు కోటీశ్వరులు ఏమీ కాదని లేక గెలవగానే నాలుగు సార్లు అందలకోట్ల రూపాయల ఆస్తులకు ఎలా అధిపతి అయ్యావని ప్రశ్నించారు. గోవా, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ, అమెరికా లాంటి చోట్ల ఆస్తులను కూడగట్టి వందల కోట్ల రూపాయలు నిజాయితీగా సంపాదించావా అని అడిగారు. మరోసారి పవన్ కళ్యాణ్ పై అనవసర విమర్శలు చేస్తే కొర్రముట్ల అవినీతిని కోడూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ తిరిగి తిరిగి ప్రచారం చేస్తానని చెప్పారు. జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కనిపించడం లేదన్నారు. నియోజకవర్గం లో ఏడు వేలకు పైగా ఇల్లు మంజూరు అయితే కేవలం 900 మాత్రమే కట్టుకున్నారని, కూడా వైసీపీ వారేనని వివరించారు. ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వమిచ్చే డబ్బు సరిపోక పేదలు అప్పులు చేయలేక ఇండ్లను తట్టుకోలేకపోతున్నారని చెప్పారు. అయినా సరే వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీలను అద్భుతమైన పథకంగా ప్రచారం చేసుకోవడం




వారి నైతికతకు నిదర్శనం అన్నారు. గట్టుమీద పల్లె జగనన్న కాలనీలో 50 ఏళ్లకు పైగా మంజూరు అయితే ఒక్క ఇల్లు కూడా పూర్తి కాలేదని, కేవలం నాలుగైదు ఇల్లు మాత్రమే పునాదులు, మిగిలినవి గుంతలు గానే మిగిలి ఉన్నాయని విమర్శించారు. కార్యక్రమంలో... జిల్లా జనసేన నాయకులు జోగినేని మనీ, పగడాల వెంకటేష్, చిట్వేలు జనసేన నాయకులు మాదాసు నరసింహ, కంచర్ల సుధీర్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రాం కమిటీ నెంబర్ మాదాసు శివ, పగడాల శివ, దాసరి వీరేంద్ర, రాయల్ కొనిశెట్టి, చక్రి, పవన్, రాజు, ఆనందలతేజ, రాయల్ నాగిశెట్టి, శివ, సువారపు హరి రాయల్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షానికి తోడు మురుగుతో జనజీవనం అస్తవ్యస్తం : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు ( జనస్వరం )** : సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 183వ రోజున 42వ డివిజన్ మన్సూర్ నగర్ ఆర్చ్ ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో మురికి కాల్వలు, సైడు కాల్వల్లో మురుగు తీయకుండా తాత్సారం చేయడంతో చిన్నపాటి వర్షాలకు కూడా మురుగు చేసి ప్రజలకు ఇబ్బందికరంగా మారుతోందని అన్నారు. ఈ ప్రాంతంలో పర్యటిస్తుంటే రోడ్లన్నీ గుంతలమయంగా ఉన్నాయని, మురుగు దుర్గంధం వెదజల్లుతోందని అన్నారు. అనేకమంది విషజ్వరాలతో అల్లాడుతున్నారని, ప్రజారోగ్యం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరిక తీర్చలేదని మహిళ ఇల్లు కూల్చారు, వైసీపీ నాయకుడి దాష్టికం.. అండగా జనసేన



నర్సీపట్నం ( జనస్వరం ) : న్యాయ పోరాటానికి భరోసా కోరిక తీర్చలేదన్న అక్కసుతో ఓ నిరుపేద మహిళ ఇంటిని కూల్చేశాడో వైసీపీ నాయకుడు. నర్సీపట్నం నియోజకవర్గం, గొలుగొండ మండలం, కొత్త ఎల్లవరం గ్రామంలో చోటు చేసుకున్న ఈ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసేన నాయకులు రాజాన వీర సూర్యచంద్ర., బాధిత మహిళను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. నిరుపేద అయిన సదరు మహిళకు కొంత మొత్తం ఆర్థిక సాయం, 50 కేజీల బియ్యం జనసేన పార్టీ తరఫున అందచేశారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ.. కన్నూరు సత్తిబాబు అనే వైసీపీ నాయకుడు ఈ దుర్మార్గానికి ఒడిగట్టినట్టు తెలిపారు. పేదలందరికీ ఇళ్లు పథకం అని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతుంటే., ఆ పార్టీ నాయకులు అదే నిరుపేదల ఇళ్లు కూలుస్తున్నారని మండిపడ్డారు. నిరుపేద మహిళ ఇల్లు కూల్చేయడం అన్యాయమన్నారు. అధికార పార్టీ నాయకుల దాష్టికానికి రెవెన్యూ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం మద్దతు పలకడాన్ని తప్పుబట్టారు. ఇంటిపన్నులు, విద్యుత్ బిల్లులు ఉన్న ఇంటిని ఎలా కూలుస్తారని నిలదీశారు. బాధితురాలికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇల్లు ఎలా కూలుస్తారని అడిగారు. స్థానిక శాసనసభ్యుడు స్పందించి బాధిత మహిళకు న్యాయం జరిగేలా చూడాలని లేని పక్షంలో జనసేన పార్టీ న్యాయపోరాటానికి సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గండెం దొరబాబు, రేగుబళ్ల శివ, లోకారపు అప్పారావు, లోవబాబు, ఇందారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత రైతులు చేస్తున్న దీక్షకు మద్దతు



**ఆత్మకూరు ( జనస్వరం )** : చేజర్ల మండలం పెల్లేరు గ్రామానికి చెందిన దళిత రైతులు గత 22 రోజులుగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదురుగా దీక్ష చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే. ఈరోజు ఆ దీక్షకు మద్దతుగా ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. దీక్షలో పాల్గొన్న ఆత్మకూరు ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్ మరియు జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేసి తదుపరి విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వంశీ, చంద్ర,భాను, అనిల్, హరీష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలపై బహిరంగ చర్చకు జనసేన సిద్ధం, మీరు సిద్ధమా ? : సింగనమల జనసేన నాయకులు



**సింగనమల ( జనస్వరం )** : జగనన్నా కాలనీలపై మాట్లాడే అర్హత, హక్కు ఒక్క జనసేన పార్టీ కి మాత్రమే ఉందని సింగనమల జనసేన నాయకులు పత్రికా ముఖంగా తెలిపారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ కల్పన పథకం కింద సొంత పార్టీ కార్యకర్తలకు తప్ప నిజమైన లబ్ది దారులకు చేసింది శూన్యమని అన్నారు. ప్రభుత్వ సలహాదారుడు, స్థానిక ఎమ్మెల్యే భర్త సాంబశివ రెడ్డి గారిని జనసేన పార్టీ తరుపున ఒకటే అడుగుతున్నామని అన్నారు. శింగనమల నియోజకవర్గం అంటే కేవలం బుక్కరాయసముద్రం ఒక్కటేనా? మిగిలిన 5 మండలాల పరిస్థితి ఏంటి? నార్పల మండలంలో పట్టాలు పంపిణి చేసి దాదాపు 2 సం. గడుస్తున్నా నవరత్నాల్లో ఒక రత్నం (జగనన్న ఇల్లు ) కనుమరుగై పోయినదన్నారు. లబ్దిదారులు అద్దెలు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. అప్పో సప్పో చేసుకొని ఇల్లు నిర్మించుకుందామన్న అధికారులు అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వాపోతున్నారు. అంతే కాక జగనన్న కాలనీల్లో ఎక్కడ మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు, ప్రభుత్వం ఘోరంగా విఫలమైనదని స్పష్టంగా కనిపిస్తోంది. జనసేనపార్టీ మండల పరిధిలోని జగనన్న కాలనీల్లో సందర్శించి మాత్రమే ఆరోపణలు చేస్తున్నాము. మా ఆరోపణలను ఆధారాలతో సహా నిరూపించడానికి మేము సిద్ధం మీరు సిద్ధమా ..? జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని విమర్శిస్తే సమస్యలు పరిష్కారం కావు, ప్రభుత్వం చిత్త శుద్ధితో లబ్దిదారులకు సాధ్యమైనంత తొందరగా నాణ్యతతో ఇల్లును నిర్మించి అందించాలని బడుగుబలహీన వర్గాల తరుపున జనసేన పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో శివ యాదవ్, నాగేంద్ర, పొన్నతోట రామయ్య జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంకాలాంలో పవన్ కళ్యాణ్ తో మాట్లాడిన వారికి ఇళ్ళ పట్టాలు రద్దు చేస్తామంటూ బెదిరిస్తున్న వాలంటీర్లు



**విజయనగరం ( జనస్వరం )** : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో మాట్లాడిన వారికి ఇళ్ళ పట్టాలు రద్దు చేస్తామంటూ వాలంటీర్లు జాబితా పట్టుకుని లబ్ధిదారులను బెదిరిస్తున్నారని జనసేన నాయకుల ఆరోపించారు. పవన్ కళ్యాణ్ పర్యటించిన నేపథ్యంలో విజయనగరం గుంకాలాంలో ఆదివారం పర్యటన 'గుంకాలాం లే అవుట్ కోసం 397 ఎకరాలు సేకరించారు. అక్కడ ఎకరానికి 10 లక్షల ఉంటే 70 లక్షలుకు కొనుగోలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని 1256 ఇళ్ళు మంజూరు అయినప్పటికీ ఒకటి నిర్మాణం చేపట్టలేదు. ఇసుక సిమెంట్ మాత్రమే ఇచ్చారని అని లబ్ధిదారులు వివరించారు వివరించారు. ఈ విషయంపై సమావేశం అయిన జనసేన పార్టీ నాయకులు. లబ్ధిదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## రోడ్లు సరిగా వేయలేని వైసీపీ ప్రభుత్వం 3 రాజధానులు కడతామనడం హాస్యాస్పదం



**సూళ్ళూరుపేట ( జనస్వరం )** : ఒక రోడ్డు సరిగా వేయలేని వైసిపి మూడు రాజధానులు, అభివృద్ధి గురించి మాట్లాడటం నిజంగా హాస్యాస్పదం అని సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదో సమాధానం చెప్పగలరా అని స్థానిక వైసీపీ ఎమ్మెల్యే సంజీవయ్యను సూటిగా ప్రశ్నించారు. పైగా ర్యాలీలకు స్థానిక వైసీపీ ఎమ్మెల్యే మరియు వైసీపీ నాయకులు చదువుకునే పిల్లల్ని వాడుకోవడం దుర్మార్గమైన చర్య అని వైసిపి అసమర్ధ పాలనపై ధ్వజమెత్తారు. జనసేన మరియు ఇతర ప్రతిపక్ష పార్టీలు సుదీర్ఘ పోరాటాల తర్వాత వచ్చిన రోడ్డు మన్నారుపోలూరు రోడ్డు, మరి అలాంటి సూళ్లూరుపేట నుంచి మన్నారుపోలూరు మీదుగా శ్రీకాళహస్తి వెళ్లే రోడ్డు విషయంలో ఎంత నాణ్యత ప్రమాణాలు పాటించారో ఈ వైసీపీ ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ గమనించాలి. అదేవిధంగా మీడియా వారు కూడా దీనిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. రోడ్డు వేసిన నెల రోజులకే గుంతలు పడ్డాయి అంటే మరో సంవత్సరంలో ఈ రోడ్డు పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు ఆలోచించాలి! ఏ అవినీతికి పాల్పడకుండా ఈ వైసీపీ ఇలాంటి నాణ్యత లేని రోడ్డు వేసుంటదా అని కూడా ఆలోచించాల్సిన అవసరం ప్రజలకు ఎంతైనా ఉంది అని జనసేన పార్టీ తరఫున తెలియజేసారు. అలాగే సోమశేఖర్ మాట్లాడుతూ రాబోయే 2024ఎన్నికల్లో ఈ వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి ప్రజలు జనసేన ను గెలిపించి పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు.

## ఏలూరు స్మశాన వాటిక వద్ద షెడ్డు కూల్చివేత



**ఏలూరు ( జనస్వరం )** : అడ్డుకోబోయిన జనసేన నేతల అరెస్ట్ జగనన్న కాలనీల్లో ఒక్క ఇల్లు కూడా కట్టలేకపోయిన ప్రభుత్వానికి కూల్చివేతలు మాత్రం నిత్యకృత్యాలుగా మారాయి. ఏలూరు, అశోక్ నగర్ లో ఫ్లాష్ స్వచ్ఛంద సంస్థ వారు చనిపోయిన మృతదేహాలను తరలించేందుకు ఫ్రీజర్ బాక్సులు, శాంతిరథాల కోసం ఎటువంటి లాభాపేక్ష లేకుండా పేదవారి కోసం ఉచితంగా షెడ్డు నిర్మించారు. గత పదేళ్లుగా ఇక్కడ దహన సంబంధిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉన్నపళంగా ఏలూరు మున్సిపల్ అధికారులకు ఆ షెడ్డు అడ్డు వచ్చింది. ఫ్లాష్ సంస్థ నిర్మించిన షెడ్డు కూల్చివేతకు సిద్ధం కాగా., ఏలూరు జనసేన పార్టీ ఇంఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అడ్డుకున్నారు. వీరిని పోలీసులు అరెస్ట్ చేసి ఏలూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలించారు. వీరి అరెస్టుకి నిరసనగా జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్టేషన్ వద్దకు వచ్చి నిరసన తెలపడంతో నోటీసులు ఇచ్చి వదిలిపెట్టారు.

## జగనన్న కాలనీలంటే ఆలమూరు ఒకటే కాదు మంత్రి జోగి రమేష్ : అంకె ఈశ్వర్

**అనంతపురం ( జనస్వరం )** : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అనంత పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ఆలమూరు జగనన్న కాలనీ మినహా మరొక కాలనీలో పర్యటించలేదు. నగర సమీపంలోని కొడిమి, ఉప్పరపల్లి, బుక్కరాయసముద్రం, చిన్మయ నగర్ కాలనీల పరిస్థితి ఏమిటో మంత్రి జోగి రమేష్ సమాధానం చెప్పి తీరాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి జోగి రమేష్ గృహ నిర్మాణాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జనసేన డిమాండ్ చేస్తుంటే.. అందుకు సమాధానం చెప్పేందుకు చేతకాక ప్రజల దృష్టిని మరలచేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.

## దళిత మహిళపైన దాడి చేసిన నిందితులను వెంటనే శిక్షించాలి



**ఆమదాలవలస, (జనస్వరం)** : ఆమదాలవలస నియోజకవర్గ మొదటి వార్డు (బైరి శాస్త్రుల పేట)లో ఇటీవలే బందారి మంజు అనే దళిత మహిళపైన భూ తగదాలో పక్క గ్రామం అయిన గాజుల కొల్లివలస సర్పంచ్ ముంజేటి కూర్మారావు అనే వ్యక్తి, కొంతమంది వ్యక్తులు పెద్దమనిషి తరహాలో వచ్చి ఆమెపై దాడి చేశారు. ఈ విషయంపై శ్రీకాకుళం జిల్లా డీఎస్పీ కూడా కేసు కట్టి దర్యాప్తు కూడా చేసారు. అయితే బందారి మంజు అనే మహిళ ఇంటర్ కాస్ట్ వివాహం వలన ఆమెకు కాస్ట్ సర్టిఫికెట్ కొత్తది ఇవ్వనివ్వకుండా రాజకీయ కుట్ర చేస్తున్నారు. దీనిపై దళితలకు అండగా జనసేనపార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది అని భరోసాతో ఆమదాలవలస నియోజకవర్గం జనసేన ఎంపిటిసి విక్రమ్ దళిత సంఘాలతో మద్దతు పలికారు. అలాగే జనసేనపార్టీ తరుపున కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాము అని భరోసా ఇచ్చారు. అలానే cast (కులధృవీకరణ పత్రం) సర్టిఫికేట్ వెంటనే ఇవ్వాలి అని వెంటనే mro(తహశీల్దార్)కి వినతి పత్రం అందించారు. అతను సానుకూలంగా స్పందించి రేపటిలోగా ఇస్తాం అన్నారు. అంతేకాక ఎంపీటీసీ విక్రమ్ తక్షణమే నిందితులని ఎక్కడున్నా అరెస్ట్ చేసి తగిన శిక్ష వేయాలని పోలీస్ అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కనివలస రాంబాబు, నాయకులు, అలానే దళిత సోదరులు, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానివి నవరత్నాలు కాదు రంగురాళ్లు



**ధర్మవరం, (జనస్వరం)** : జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేస్తే మీ పార్టీలో మీకు మార్కులు వేస్తారని ఏమైనా పవన్ కళ్యాణ్ మీద విమర్శలు చేస్తున్నారా అలాంటి ఉద్దేశం ఏమైనా ఉంటే మానుకోమని హెచ్చరించి జగనన్న కాలనీలు సందర్శించడానికి మీరు వస్తారా! మీ ఎమ్మెల్యేలు, మీ మంత్రులు వస్తారా! రండి కాలనీలను సందర్శించి మీ అవినీతిని బయటపెడదామని అలాగే 170 స్థానాల్లో గెలవడం కాదు డిపాజిట్లు కూడా రావని మీది నవరత్నాలు కాదు రంగురాళ్ళని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామాంజనేయులు, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు,కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు పేరూరు శ్రీనివాసులు, కోటికి రామాంజి, బండ్ల చంద్రశేఖర్, దాడితోట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాలి షాహిద్ దర్గాపై అంత కక్ష ఎందుకో ? : పోతిన మహేష్ ధ్వజం

- వెల్లంపల్లి శ్రీనివాస్ తన బినామీల కోసం, దర్గా ఆస్తులను కబ్జా చేయడం కోసం కొత్త కమిటీ అని నాటకాలు ఆడుతూ తెరమీదకి తెస్తున్నారు.
- పశ్చిమంలో ఒక్క దర్గాకైనా కమిటీ వేశారా?
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్

**విజయవాడ, (జనస్వరం)** : గాలి షాహిద్ దర్గా పై అంత కక్ష ఎందుకు అని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి పోతిన మహేష్ అన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెల్లంపల్లి శ్రీనివాసరావు ముస్లింలకు మంచి కాదు మోసం చేస్తున్నారని, గాలి షాహిద్ దర్గా పై అంత కక్ష ఎందుకో ? సమాధానం చెప్పాలని, పేద ముజావర్లకు చెందిన భూములను వెల్లంపల్లి శ్రీనివాస్ మిత్రుల చెరలో ఉన్న మాట ముమ్మాటికీ నిజమని, దమ్ముంటే వారి చెరలో నుంచి కబ్జా అయిన భూములను విడిపించాలని, వెల్లంపల్లి శ్రీనివాస్ తన బినామీల కోసమే దర్గా ఆస్తులను కబ్జా చేయడం కోసం కొత్త కమిటీ అని నాటకాలు ఆడుతూ తెరమీదకి తెస్తున్నారని, పరస్పర అంగీకారంతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ వక్ఫ్ బోర్డు,వక్ఫ్ యాక్ట్ ను అనుసరించి గాలి షాహిబ్ దర్గాకు డైరెక్ట్ మేనేజ్మెంట్ కింద రెండు సంవత్సరాల కాల పరిమితితో అనుమతిని మంజూరు చేస్తే వెల్లంపల్లి శ్రీనివాస్ వచ్చిన ఇబ్బంది ఏమిటో సమాధానం చెప్పాలని, ఎవరికి ఏ భూమి లీజుకి ఇవ్వాలన్నా అది కేవలం వక్ఫ్ బోర్డు అనుమతితోనే ఇవ్వాల్సి ఉంటుందని, దాన్నుంచి తప్పించి కాజేసే కుట్రలో భాగంగానే వెల్లంపల్లి కుతంత్రాలు రచిస్తున్నారని, గతంలో వక్ఫ్ కు 7 శాతం ఆదాయంలో భాగంగా చెల్లించేవాళ్లు కానీ నేడు పరస్పర అంగీకారంతో 20 శాతం వక్ఫ్ బోర్డుకు 80 శాతం దర్గాకు చెందినగా అంగీకారం కుదిరిందని, ఏ లీజైన డైరెక్ట్ మేనేజ్మెంట్లో వక్ఫ్ బోర్డ్ అనుమతి లేకుండా ఇవ్వలేరని, దీనివల్ల స్థానిక ఎమ్మెల్యే కి వచ్చిన ఇబ్బంది ఏంటో చెప్పాలని, కాజా కోసం ఇంత డ్రామాని, కాజాకు వెల్లంపల్లి శ్రీనివాస్ కు మధ్య ఉన్న క్విడ్ ప్రోకో ఒప్పందం ఏమిటో ? చెప్పాలని, గతంలో వెల్లంపల్లి కుటుంబ సభ్యులకి కారు, వాచి కొనిచ్చారని ప్రజలు మాట్లాడుకుంటున్నారని, వెల్లంపల్లి ఊసరవెల్లి లాంటోడని, ముసలి పులి బంగారు కడియం లాగా చూపించి మోసం చేస్తాడని, కాజా వెల్లంపల్లి వలలో పడొద్దని, పేద 400 ముజావర్ల కుటుంబాలకు చెందాల్సిన డబ్బులు కాజేసేందుకే శ్రీనివాస్ కుట్రలు పన్నుతు వివాదాల సృష్టిస్తున్నాడని, ఏ రాజకీయ పార్టీ ఏనాడు గాలి షాహిబ్ దర్గా విషయాలలో జోక్యం చేసుకోలేదని, జలీల్ ఖాన్ గతంలో బలవంతంగా దర్గా జోలికి వెళ్లినందుకు ఆయనకే ఏ గతి పట్టిందో నేడు వెల్లంపల్లి కి అదే గతి పట్టి తీరుతుందని, గాలి సాహెబ్ దర్గా కి చెందిన భూములు విజయవాడ నగరంలోని చాలామంది రాజకీయ పెద్దల చేతిలో ఉన్నాయని, వెల్లంపల్లి శ్రీనివాసరావు ఏనాడు ముస్లిం మైనార్టీలకు అండగా నిలబడలేదని, షాది ఖానా




విషయంలో కానీ, అస్లాం హత్య కేసు విషయంలో కానీ వైఎస్ఆర్సిపి నాయకులైన చాంద్ భాషా కుమార్తె అత్యాచార విషయంలో కానీ స్పందించలేదని ముస్లింలు మైనారిటీలు అంటే వెల్లంపల్లి కి ఎప్పుడు చిన్న చూపేనని పశ్చిమ నియోజకవర్గంలో ముస్లింలకి చెందిన ఏ ఒక్క దర్గాకు కమిటీ నేటికీ వేయలేదని మూసాఫిర్ ఖానా, ఇందాద్ ఘర్,షా ఖాదరి హుస్సేనీ దర్గా, జిల్లా వక్ఫ్ బోర్డ్ లకు నేటికీ కమిటీలు వేయలేదని గాలిబ్ షాహీద్ దర్గా జోలికి వస్తే ఊరుకోమని తగిన రీతిలో బుద్ధి చెప్తామన్నారు. విలేకరుల సమావేశంలో డివిజన్ అధ్యక్షులు పొట్నూరి శ్రీనివాసరావు, సిగ్గం శెట్టి రాము గుప్తా పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్ కుటుంబానికి న్యాయం చేయండి



**ఆళ్లగడ్డ, (జనస్వరం)** : ఆళ్ళగడ్డ నియోజకవర్గం, శిరివెళ్ళ మండలంలో నివసిస్తున్న రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సల్లా.శివ గుర్రప్ప కు 2009 వ సంవత్సరం Y.S రాజశేఖర్ రెడ్డి హయాంలో 5 ఎకరాల భూమిని ఇవ్వగా ఆ భూమి సాగుకోసం దాదాపు 20 లక్షల పైన ఖర్చు చేసి దాదాపు 10 సంవత్సరాలు సాగు చేసుకుంటున్న భూమిని 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చాక రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సల్లా శివ గుర్రప్పకి ఇచ్చిన 5 ఎకరాల భూమిని వైసిపి ప్రభుత్వం లాక్కొని అక్కడ జగనన్న కాలనీని ఏర్పాటు చేసి ప్లాట్స్ వేయడం జరిగింది. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సల్లా శివ గుర్రప్ప ఇదేంటి నాకు ఇచ్చిన భూమిని జగనన్న కలనిగా ప్లాట్స్ ఎలా ఇస్తారు అని ప్రశ్నించగా, అక్కడ ఉన్నటువంటి అధికారులు మీకు మరొక్కచోట 5ఎకరాల భూమిని కేటాయిస్తాము అని చెప్పిన అధికారులు ఇంత వరకు భూమిని ఇవ్వకపోగా, జగనన్న కాలనీగా మార్చిన స్థలాన్ని ఇంత వరకు పేద ప్రజలకు కూడా ఇవ్వలేదు అని అన్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వై.విశ్వనాథ్, ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య, శిరివెళ్ళ మండలం జనసేన నాయకులు పసుల నరేంద్ర యాదవ్ వెంటనే అక్కడికి వెళ్లి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సల్లా శివ గుర్రప్ప తండ్రిని అడిగి వారికి జరిగిన అన్యాయం గురించి తెలుసుకొని ఈ విషయాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. అనంతరం విశ్వనాథ్, మల్లయ్య మీడియాతో మాట్లాడుతూ రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగికి న్యాయం చేయలేని ప్రభుత్వం సామాన్యునికి ఏ విధంగా న్యాయం చేస్తుందని ప్రశ్నించారు. కలెక్టర్, స్థానిక వైసీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తక్షణమే ఆర్మీ జవాన్ ఉద్యోగి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రంగ, గురునాథ్ రాయల్, పిచికె రాజు, మారేళ్ల మనోజ్, బండి రామచంద్రుడు, సజ్జల నాగేంద్ర, దూలం చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో "ఇంటింటా జనసేన"



**అనంతపురం ( జనస్వరం )** : జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో... "ఇంటింటా జనసేన" కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం నియోజకవర్గంలో .... కమలానగర్ భాషా హోటల్ మెకానిక్ నగర్ ప్రాంతాల్లో క్రియాశీలక సభ్యులను కలిసి వారి ఇంటికి వెళ్లి క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేస్తూ, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, నగర్ మంజునాథ్, వెంకటాద్రి నాయక్, హేమంత్ నాయక్, పురుషోత్తం నాయక్ , పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవినీతి నాయకులకు లీడర్ జగన్ మోహన్ రెడ్డి

**రైల్వే కోడూరు, (జనస్వరం)** : రైల్వే కోడూరు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే కోరమట్ల శ్రీనివాసులు చేసిన వ్యాఖ్యలను రైల్వేకోడూరు జనసేన వేదికగా ఖండిస్తున్నాము. కొరముట్ల కోడూరులో నిర్వహిస్తున్న గడపగడప కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ ని విమర్శించడం జరిగింది. రైల్వేకోడూరు జనసేన వేదికగా కొరముట్లని రెండు విషయాలు అడగాలని కొరుకుంటున్నామని తెలిపారు. మొదటగా మీ గ్రామం బ్రిడ్జి పూర్తి చేసి మాట్లాడితే బాగుంటుందని ఎమ్మెల్యేకి సలహా ఇస్తున్నాం. రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలో వచ్చాక పావలా వంతు కూడా అభివృద్ధి చేయకుండా మెహర్బానీ మాటలు మాట్లాడుతున్న నాయకుడు మీ జగన్ రెడ్డి అని గుర్తు చేస్తున్నాం.అం దుకే జనసేన తరఫున పావలా జగన్ మోహన్ రెడ్డి అని నామకరణం చేస్తున్నామని తెలిపారు. మీ నాయకుడి బిరుదుని ఎదుటివారికి ఆపదించి మాట్లాడటం మీ మూర్ఖత్వమే అని తెలియజేస్తున్నాం. మీరు ప్రతిపక్షంలో ఉన్నపుడు చంద్రబాబు మీద అవినీతి చక్రవర్తి అని బుక్కు ప్రింట్ చేసి ఒక్క రూపాయి కూడా అవినీతిని నిరూపించలేక జగన్ రెడ్డి చంద్రబాబుతో తమ దొంగ చాటు స్నేహాన్ని జనసేన తరపున గుర్తు చేస్తున్నాం. రాబోయే ఎన్నికల్లో కోడూరులో ఎగిరేది జనసేనపార్టీ ఎమ్మెల్యే జెండా అని ఘంటా పదంగా చెప్తున్నాం. నాలుగు సార్లు కోడూరు ఎమ్మెల్యేగా గెలిచిన కోరమట్ల శ్రీనివాసులు కోడూరు అభివృద్ధికి చేసిన ప్రయత్నం శూన్యం అని ఈ సమావేశం సందర్భంగా ప్రజలందరికీ తెలియజేస్తున్నామని తెలిపారు. రాజంపేటను జిల్లా హెడ్ కోటర్ గా చేసుకొనే పోరాటంలో కొరముట్ల శ్రీనివాసులు నిర్వీర్యం చేసిన ఘనత దక్కించుకున్నారని ఈ సమావేశం సందర్భంగా ప్రజలందరికీ తెలియజేస్తున్నాం.



ఇప్పటికైనా ఎమ్మెల్యే వాస్తవాలను గుర్తించి పవన్ కళ్యాణ్ మీద అకారణంగా నిందలు వేసే కార్యక్రమానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు ముత్యాల కిషోర్, మర్రి రెడ్డి ప్రసాద్, ఉత్తరాది శివకుమార్, యద్దల అనంతరాయులు, లింగాల హరి, జనసేన నాయకులు నగిరిపాటి మహేష్, సిరియాల శివకుమార్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యకికి ఆర్థిక సాయం



**పాలకొండ, (జనస్వరం)** : పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం పొట్లి గ్రామనికి చెందిన దేబారికి శంకరరావు(35) గత కొంతకాలంగా పూర్తిగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. డాక్టర్స్ సలహామేరకు సర్జరీ చేసి అతని శరీరం నుండి కొన్ని అవయవాలను కూడా పూర్తిగా తొలగించారు. మరల తదుపరి చికిత్స కోసం ఈమధ్య హాస్పిటల్లో వైద్యులును సంప్రదించగా అతని యొక్క ఆరోగ్యశ్రీ కార్డును పరిశీలించి ఇదివరకే నీ చికిత్స కోసం 3, సందర్భాలలో ఆరోగ్యశ్రీ కార్డు ఉపయోగించునందున నీయొక్క లిమిట్ పూర్తయినది కాబట్టి నీకు ఇంకా ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సపొందుటకు వీలు పడదని డాక్టర్స్ చెప్పడం జరిగింది. కావున తమ ఆర్థిక పరిస్థితి చూసి స్థానిక పొట్లి గ్రామ జనసైనికులు సహాయ సహకారంతో పాలకొండ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు గర్భన సత్తిబాబు ఆధ్వర్యంలో 17500/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొట్లి జనసేన నాయకులు ప్రసాద్, శివ, గోవింద్, గోవింద్, పండు, శ్రీను, రాంబాబు, మోహన్, చందు, సోముబాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు అరికట్టండి : కదిరి జనసేన నాయకులు

**కదిరి ( జనస్వరం )** : దేశంలో గంజాయి, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలు మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో పట్టుబతున్నాయి వీటికి కేంద్రబిందువు మన ఆంధ్రప్రదేశ్ కావడం, రాష్ట్ర యువత భవిష్యత్తు ఎలా ఉంటుందో అని బాధ కలుగుతోందని జనసేన నాయకులు అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి మత్తు పదార్థాలపై ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల "గంజాయి ఆంధ్రప్రదేశ్" గా మారుతోంది అని రాష్ట్ర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ జగన్ రెడ్డి మద్యపానాన్ని పూర్తిగా నిషేదిస్తామని హామీ ఇచ్చి మాట మార్చడం జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్న అసాంఘిక ఘటనలు చాలా వరకు మద్యం, గంజాయి, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వల్లనే రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నా ఈ రాష్ట్ర హోం మంత్రి, రాష్ట్ర పోలీస్ కమిషనర్ గంజాయి, హెరాయిన్ అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కదిరి పట్టణంలో చాలా వరకు యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని కూడా పోగొట్టుకుంటున్నారు. నిత్యం మద్యం మత్తులో గొడవలకు దిగటం వాహనాలు ఎలా పడితే అలా నడపటం,ముఖ్యంగా కదిరి పట్టణంలో కొన్ని కొన్ని ( ఉదా: సున్నపు గుట్ట తాండా,నిజాం వలి



కాలనీ, అడపాల వీధి,) ప్రాంతాల్లో మత్తులో ఆడబిడ్డలపై ర్యాగింగ్ కు పాల్పడటం వల్ల తల్లి తండ్రులు తమ బిడ్డలను పాఠశాలకు, ట్యూషన్స్ కి పంపించాలి అంటేనే భయపడుతున్నారు. కావున పోలీసు అధికారులు ఇటువంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన వారికి వారి తల్లి తండ్రుల సమక్షంలోనే కౌన్సిలింగ్ ఇచ్చి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఇందుకు జన సేన పార్టీ తరపున మీకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసుకుంటున్నామని కదిరి జన సేన పార్టీ ఇంచార్జీ భైరవ ప్రసాద్,కదిరి పట్టణ అధ్యక్షులు కాయల చలపతి మీడియా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ నాయకులు గంగరాజు, శ్రీనివాసులు, గంగులప్ప, అంకాలప్ప,కదిరి ఐటీ వింగ్ కోఆర్డినేటర్ పొరకల రాజేంద్ర ప్రసాద్, పులగంపల్లి రాజా, సాడగల గణేష్ రాజ్, అన్నం జయ వర్ధన్,గుంత ప్రతాప్, భరత్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# దళితులకు జనసేన పార్టీ అండగా ఉంటుంది : పేడాడ రామ్మోహన్ రావు

**ఆమదాలవలస, (జనస్వరం)** : ఆమదాలవలస నియోజకవర్గం బైరిశాస్త్రల పేట గ్రామంలో దాడిలో గాయపడ్డ దళితులను పరామర్శించిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావు. ఇటీవల భూతగాధాలు నేపథ్యంలో గాజుల కొల్లివలస అధికార పార్టీ నేత బైరి శాస్త్రుల పేటకు చెందిన బండారి మంజు అనే దళిత మహిళపై కులం పేరుతో దూషించడమే కాకుండా దాడి చేయడంతో వారిని పరామర్శించి జనసేన పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అలాగే దాడికి కారణమైన దోషులను



వెంటనే శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను కోరారు. అలాగే దళితులపై ఎన్నో చట్టాలు చేసినప్పటికీ అధికార పార్టీ నాయకుల అండదండలతో దళితుల మీద దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు.

# సైదాపురం – దేగపూడి రోడ్డు పటిష్ఠ నిర్మాణ కోసం జనసేన నిరసన

**నెల్లూరు, (జనస్వరం)** : నెల్లూరు జిల్లాలో అధికారపార్టీ ఎం ఎల్ ఏ లు అభివృద్ధి వికేంద్రీకరణకు ర్యాలీలు చేయడం హాస్యస్పదంగా ఉందని నెల్లూరు జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆరోపించారు. వెంకటగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గుడూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సైదాపురం మండలం కన్వెనర్ తొండమనాటి శివ, ఉపాధ్యక్షులు మగ్గం నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సైదాపురం-దేగపూడి రోడ్లు దుస్థితిపై మండలం కేంద్రము నుండి తహాశీల్దార్




కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ మార్నింగ్ సి ఎం సార్ గాఢ నిద్ర లేవండి సార్ రోడ్లు వేయండి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రోడ్లు దారుణంగా ఉంటే ప్రజల ప్రాణాలను గాలి కొదిలేసి రాష్ట్రాన్ని మైనింగ్ ల ను దోచుకుంటు నిరుద్యోగ సమస్య పట్టించు కోకుండా మార్కెట్ లో సామాన్యులకు అందని ఎత్తులో ధరలను పెంచేస్తున్నారని మండిపడ్డారు.ఈ సందర్భంగా రోడ్డు దుస్థితిని ప్రభుత్వానికి తెలియజేయాలని తహాశీల్దార్ పాలక్రిష్ణకు జనసేన నాయకులు జనసైనికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మహిళా కార్యదర్శి చామండి రాదమ్మ, కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు పూసల లక్ష్మి మల్లేశ్వర రావు, నియోజకవర్గ కాపు సంక్షేమసేన అధ్యక్షులు బీసాబత్తిని లక్ష్మి కాంత్ జనసైనికులు పాల్గొన్నారు.

# పాలకొండలో జనసేన – గిరిసేన జనం వద్దకు జనసేన 35వ రోజు కార్యక్రమం

**పాలకొండ ( జనస్వరం )** : జనసేన- గిరిసేన జనం వద్దకు -జనసేన 35వ రోజు కార్యక్రమంలో భాగంగా పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ జనసేన జానీ మాట్లాడుతూ వైస్సార్సీపీ పార్టీ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాన్ని క్షేత్రస్థాయిలో ఎండగట్టేందుకు వీరఘట్టం మండల కేంద్ర పరిధిలో విస్తృతంగా పర్యటించి ప్రతి సమస్య తెలుసుకుని, ప్రజల పక్షాన నిలబడి అవి పరిష్కారం అయ్యేవరకు ప్రభుత్వం పై జనసేన పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. మత్స. పుండరరీకం మాట్లాడుతూ టీమ్ పిడికిలి పోస్టర్స్ ను గ్రామంలోకి ప్రచార నిమిత్తం పవన్ కళ్యాణ్ గారిని, జనసైనికులు, వీరామహిళలను ఎన్నో విధాలుగా అనరాని మాట్లాడిన ఇబ్బందులు పెట్టిన ఇంతవరకూ తగ్గాం... ఇకనుంచి ఎవ్వరైనా పవన్ కళ్యాణ్ గురించి గాని, జనసేన పార్టీ గురించి గాని అధికార పక్ష నేతలు మీడియా ముందు ఆనంవసరంగా మాట్లాడితే సమాధానం చెప్పేందుకు గ్రామ గ్రామన జనసైనికులు సిద్దగా ఉండాలని కోరారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు జనసేన పార్టీ దగ్గర తగ్గాల్సిందే అనే పోస్టర్స్ ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స.కృష్ణరావు, వాన కైలాష్, వావిలపల్లి రాంబాబు, భార్గవ్, పి.చరణ్, మత్స. భరత్ నాయుడు, చింత గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# పెడనలో మంత్రిని ప్రశ్నిస్తూ జనసేన పోస్టర్లు

- పోలీసుల ఎదుటే వైసీపీ శ్రేణుల వీరంగం
- జనసేన కార్యకర్తలపై దాడి
- జనసేన కార్యకర్తలనే అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పెడనలో ఉద్రిక్తత.. ఇరు వర్గాల మీద కేసులు నమోదు



**పెడన ( జనస్వరం )** : పెడన నియోజకవర్గంలో సమస్యలపై మంత్రి శ్రీ జోగి రమేష్ ని ప్రశ్నిస్తూ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ వేసిన గోడపత్రికలు కలకలం సృష్టించాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గోడపత్రికల ద్వారా మంత్రిని ప్రశ్నించగా, పెడనలో వాటిని అతికిస్తున్న జనసైనికుల మీద వైసీపీ శ్రేణులు మూకదాడికి దిగాయి. అర్ధరాత్రి తరుముకుంటూ పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోలీసులు చూస్తుండగానే దాడి చేసిన ఘటన శుక్రవారం పెడనలో ఉద్రిక్తతలకు దారి తీసింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు జనసేన కార్యకర్తల మీద దాడి చేయగా పోలీసులు జనసైనికుల్నే అరెస్టు చేశారు.సయ్యద్ షఫీ అనే కార్యకర్త ఇంటికి కానిస్టేబుల్ వెళ్లి మరీ తీసుకువచ్చి వైసీపీ నాయకులతో దాడి చేయించారు. అర్ధరాత్రి పెడనలో కలకలం రేపిన ఆ ఘటన మీద జనసేన నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎదుట పార్టీ శ్రేణులు నిరసనకు దిగారు. మొదట న్యాయ విభాగానికి చెందిన నాంచారయ్య నాయుడుతో కలసి స్టేషన్ కు వెళ్లి తమ కార్యకర్తలను వదిలేయాలని కోరారు. స్థానిక ఎస్.ఐ. అందుకు ససేమిరా అనడంతో గొడవ మొదలయ్యింది. తమ కార్యకర్తలను విడుదల చేయాలని రామ్ సుధీర్ నిరసనకు దిగడంతో పాటు తమ పార్టీ కార్యకర్తలపై దాడి చేసిన వైసీపీ నాయకుల మీద కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో ఆయన్ని కూడా అరెస్టు చేశారు. దీంతో జిల్లా నాయకత్వం మొత్తం పెడన తరలివచ్చింది. న్యాయ విభాగం నాయకులు, అధికార ప్రతినిధి పోతిన మహేష్ తదితరులు పోలీసులతో మాట్లాడారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చివరికి ఇరువర్గాల మీద కేసులు నమోదు చేసి స్టేషన్ బెయిల్ ఇచ్చి విడుదల చేశారు. ఈ వ్యవహారంలో పోలీసుల తీరు పట్ల జనసేన నేతలు విమర్శలు గుప్పించారు. పోలీసుల సమక్షంలో పోలీస్ స్టేషన్ లో దాడి చేయడమేంటని.. సీసీ కెమెరా ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బండి రామకృష్ణ, మండలి రాజేష్, తాడిశెట్టి నరేష్, బూరగడ్డ శ్రీకాంత్, సందు పవన్, మరీదుశివరామకృష్ణ, శింగలూరి శాంతిప్రసాద్, బత్తిన హరిరామ్, రాయపూడి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి బాడుగలా ఇంటి పన్నులు కట్టాల్సి వస్తోంది : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు ( జనస్వరం )** : సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 186వ రోజున 42వ డివిజన్ మన్సూర్ నగర్ లాల్ దర్గా ప్రాంతంలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారం దిశగా పోరాడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు దారుణంగా మారాయన్నారు. 3 అంకణాలు కూడా లేని ఇళ్ళకు ఈ ప్రాంతంలో 20వేల నుండి 30వేల రూపాయల వరకు ఇంటి పన్నులు వేసి ఉన్నారని, ఎవరి సొంత ఇళ్లల్లో వారు బ్రతికేందుకు ప్రభుత్వానికి బాడుగ లాగా ఇంటి పన్నులు మారిపోయాయని దుయ్యబట్టారు. ఇంటి పన్నుకు తోడు కుళాయి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రభుత్వం సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఈ అడ్డగోలు పన్నులు ఆగాలంటే పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలని, ఆ దిశగా ప్రజల ఆశీస్సులు కావాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వేపల్లిలో పవన్ కళ్యాణ్ కటౌట్లపై వైసీపీ ప్రతాపం

- సర్వేపల్లి నియోజకవర్గంలో కలకలం
- మొదట పార్టీ కార్యాలయం వద్ద కటౌట్ల చించివేత
- ఇప్పుడు జాతీయ రహదారి పక్కన ఉన్న కటౌట్ల తొలగింపు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు




సర్వేపల్లి ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వస్తున్నారంటే భయపడుతున్న వైసీపీ ప్రభుత్వం.. ఇప్పుడు ఆయన బ్యానర్లు కటౌట్లకు సైతం వణుకుతోంది. బ్యానర్లు ఎక్కువ కనబడితే ముఖ్యమంత్రికి ప్లాస్టిక్ హోర్డింగుల మీద నిషేధం గుర్తుకు వచ్చినట్టు.. సర్వేపల్లి నియోజకవర్గంలో శ్రీ పవన్ కళ్యాణ్ కటౌట్లు చూస్తే అధికార పార్టీ నాయకులకు అనుమతులు, అడ్డంకులు గుర్తుకువస్తున్నాయి. ఈ నెల 8వ తేదీ సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయానికి సమీపంలో రెండు భారీ కటౌట్లు పార్టీ నాయకుడు బోబ్బేపల్లి సురేష్ ఏర్పాటు చేశారు. అదే రోజు మరో రెండు కటౌట్లు విక్రమ సింహపురి యూనివర్శిటీ సమీపంలో జాతీయ రహదారి పక్కగా ఏర్పాటు చేశారు. 10వ తేదీ గుర్తుతెలియని దుండగులు పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కటౌట్ చించివేశారు. ఈ వ్యవహారంపై బోబ్బేపల్లి సురేష్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరుపుతాం అని కూడా చెప్పలేదు. గురువారం జాతీయ రహదారి మీద ఏర్పాటు చేసిన కటౌట్ల మీద కూడా కన్ను పడింది. ముగ్గురు వ్యక్తులు ఆ కటౌట్లు తొలగిస్తుండగా.. అటుగా వెళ్తున్న వారు వీడియోలు చిత్రించి జనసేన నాయకులకు పంపారు. ఈ వ్యవహారం మీద జనసేన శ్రేణులు భగ్గుమంటున్నాయి. ఇది వైసీపీ శ్రేణుల పనేనని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేస్తే పోలీసులు స్పందించకపోవడం వల్లే ఇప్పుడు ఉన్న కటౌట్లు కూడా బహిరంగంగా తొలగించారని మండిపడుతున్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీలకు సమాన హక్కులు ఉంటాయని, పోలీసులు అధికార పార్టీకి తొత్తుల్లాగా వ్యవహరించరాదని అంటున్నారు. జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ రెడ్డి తో కలసి మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేస్తామని.. స్పందన రాని పక్షంలో కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేసి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# దాములూరులో జనసేన రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు



**మైలవరం ( జనస్వరం )** : దాములూరులో జనసేన రచ్చబండలో ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కారం దిశగా కృషి చేస్తామని, పేదలను ఆర్థికంగా నష్ట పరుస్తున్న జగన్ ప్రభుత్వంకు తగిన గుణపాఠం చెప్పాలని ఇంచార్జ్ అక్కల గాంధీ మోహన్ అన్నారు. ఇబ్రహీంపట్నం జనసేన పార్టీ అధ్యక్షుడు పోలిశెట్టి తేజ ఆధ్వర్యంలో దామలూరు జనసేన పార్టీ గ్రామ కమిటీ ప్రకటించటం జరిగింది. దాములూరు గ్రామ అధ్యక్షునిగా పంది శ్రీను, ఉపాధ్యక్షులుగా గణేష్, నజీర్ ను ప్రకటించడం జరిగింది. గ్రామ ప్రధాన కార్యదర్శిగా రాజేష్, సుమారు 22 మంది సభ్యులతో ఈ కార్యవర్గం రూపుదిద్దుకుంది. గ్రామంలో జనసేన పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీమతి చింతల లక్ష్మి, శ్రీమతి రావి సౌజన్య మరియు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించిన బత్తుల వెంకటలక్ష్మి



రాజానగరం ( జనస్వరం ) : సీతానగరం మండలంలో బాధిత కుటుంబాలను పలకరించి కొంత ఆర్థిక సహాయం అందించిన రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకురాలు బత్తుల వెంకటలక్ష్మి. పురుషోత్తపట్నం గ్రామానికి కండెల్లి సతీష్ (చిరంజీవి)కి మిషన్ ప్రమాదంలో కాలికి గాయం అయింది. వారిని పలకరించి వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రూ. 5,000 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. సింగవరం, దుర్గమ్మ కాలనీకి చెందిన సత్తి మంగతాయారు గారికి డెంగ్యూతో బాధపడుతుండగా... వారి పేదరికం దృష్ట్యా రూ. 5,000 ఆర్థిక సహాయం అందించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరరావు, ప్రశాంత్ చౌదరి, కాండ్రేకుల పోసి రత్నాజి, మద్దాల యేసుపాదం, మట్ట సుబ్రహ్మణ్యం, చీకట్ల వీర్రాజు, కొండాటి సత్యనారాయణ, సత్యప్రసాద్, పిండి వివేక్, కొట్టి రవీంద్ర, చిక్కం నాగేంద్ర, బ్రహ్మం, కిల్లాడి వీరయ్య, బి ప్రసాద్ గారు ఇతర నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు అందించిన మామిడి దుర్గా ప్రసాద్

న్యూస్ ( జనస్వరం ) : దత్తిరాజేరు మండలం రాజుల రామచంద్రపురం గ్రామములో జరిగిన అగ్ని ప్రమాద భాదితుల్ని జనసేన పార్టీ జిల్లా కార్యక్రమల నిర్వహణ కమిటీ సభ్యులు మామిడి దుర్గా ప్రసాద్ పరామర్శించారు. బాధితులకు నిత్యావసర సరుకులు అందించారు. ఆర్థిక సాయం చేసారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామా సచివాలయ సిబ్బందితో మాట్లాడి ప్రభుత్వ సాయం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్య బొబ్బాధీ, చరణ్, దేవరాపు సురేష్ పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో ఘనంగా ఝూన్సీ లక్ష్మీబాయి 194 జయంతి వేడుకలు




నెల్లూరు, (జనస్వరం) : జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ సూచనలతో నెల్లూరు రూరల్ జనసేన 33 వ డివిజన్ కమిటీ ఇంచార మనీషా ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధురాలు భారత మహిళా శక్తిని, సాధికారతను చాటిన వీర మహిళ ఝూన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో లైంగిక వేధింపులకు గురైన పేద మైనర్ బాలిక విషయంలో బాధితురాలికి జనసేన పార్టీ తరపున అండగా నిలబడి నిందితున్ని అరెస్టు చేయించిన కమిటీ లీగల్ కమిటీ సభ్యురాలు సుభాషినికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ ఇంతమంది మహిళలు ఈ డివిజన్ నుంచి జనసేనపార్టీకి మద్దతుగా నిలవడం శుభపరిమాణం అని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఎప్పుడు సాధారణ కుటుంబాల నుంచి మహిళలు బయటకు వచ్చి వారి సమస్యలు సాధికారతకు ప్రయత్నించాలని చెబుతుంటారు. దేశం కోసం పోరాడిన ఝూన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న రుగ్మతలను రూపు మాపేందుకు ప్రతి మహిళా ఒక కాళికాదేవి కావాలని తెలిపారు. సగటు కుటుంబాల నుంచి మహిళలు వస్తే కుటుంబాలలో జరిగే ఇబ్బందులు తెలిసి పాలనపరంగా మార్పులు వస్తాయి అని తెలిపారు. మహిళలకు అందరికి అండగా మహిళా కమిటీ మరియు లీగల్ టీం ఉందని ఏ సమస్య వచ్చినా మీ తరపున జనసేన పార్టీ అండగా నిలబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కృష్ణ పెన్నా జిల్లాల మహిళా కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శులు ఆలియా, సావిత్రి, రాధమ్మ, మహిళా నాయకురాలు కృష్ణవేణి, కస్తూరి, సుజాత, మనీషా, జిల్లా కార్యదర్శులు పూసల మల్లేశ్వర రావు, ప్రశాంత్ గౌడ్, స్థానిక జనసేన నాయకులు రాజా శంకర్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.




ఒంగోలు, (జనస్వరం) : ఒంగోలులోని జనసేనపార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సూచన మేరకు వీరమహిళ విభాగం ఆధ్వర్యంలో ఝూన్సీ లక్ష్మీబాయి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి చనపతి రాంబాబు, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ప్రకాశం జిల్లా కార్యక్రమల కమిటీ సభ్యులు బొందిల మధు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు ఆకుపాటి ఉష, నరేష్ గంధం, తన్నీరు ఉష, 25వ డివిజన్ అధ్యక్షులు నరేంద్ర పోకల, 21వ డివిజన్ అధ్యక్షురాలు వాసుకి నాయుడు, 33వ డివిజన్ అధ్యక్షులు హరి, జనసేన నాయకులు భూపతి రమేష్, చెన్ను నరేష్, వీర మహిళ సుంకర కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.




విజయవాడ, (జనస్వరం) : ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని, దురాక్రమణను ధిక్కరించిన సామ్రాజ్ఞి, ఆశయ సాధనకు ఆయుధాన్ని చేపట్టి అలుపెరుగక పోరాడిన ధీశాలి, అనుబంధాలు నెలవైన మాతృమూర్తి ఝూన్సీ రాజ్య సారధి రాణీ లక్ష్మీ బాయి 194వ జయంతి వేడుకలను జనసేనపార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర మహిళలు మాట్లాడుతూ ఝూన్సీ లక్ష్మీబాయి మహిళలందరికీ ఆదర్శమని ఆమె స్ఫూర్తిని నింపుకొని ముందుకు సాగాలని, ఝూన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ అన్యాయాన్ని ఎదిరించాలని, వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెరిగాయని, మహిళలకు రక్షణ కరువైందని ప్రభుత్వంలో మహిళలు అన్యాయాన్ని ప్రశ్నిస్తే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని, మహిళా సాధికారత పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమవుతుందని, జనసేనపార్టీ వీర మహిళలకు పెద్దపీట వేస్తుందని, రాబోయే రోజుల్లో ఒక్కొక్క మహిళ ఒక లక్ష్మీ ఝూన్సీ బాయ్ అయ్యి వైసీపీకి తగిన రీతిలో బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చో పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీదేవి, నగర ప్రధాన కార్యదర్శి ముబీనా, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమారి, పాల రజిని, అమ్మవారి ధార్మిక సేవ మండలి కమిటీ సభ్యులు రేవడి రమాదేవి, సుజాత, శిరీష, అక్తార్ ఉన్నిసా తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు ( జనస్వరం ) : పాలకొల్లు నియోజకవర్గం వీర మహిళ విభాగం 194వ జయంతి సందర్భంగా ఝూన్సీ రాణి లక్ష్మీబాయి గారికి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ దేశ ప్రజలపై తెల్లదొరల దమనకాండకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం సాగించి ఆత్మార్పణం చేసిన దిశాలి ఝూన్సీ రాణి అని తెలుపుతూ పవన్ కళ్యాణ్ మహిళా సాధికారతకు, రాజకీయాలలో మహిళల ప్రాధాన్యతకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెరిగాయని, మహిళలకు రక్షణ కరువైందని ప్రభుత్వంలో మహిళలు అన్యాయాన్ని ప్రశ్నిస్తే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని, మహిళా సాధికారత పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమవుతుందని, జనసేనపార్టీ వీర మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రియా, భవాని, పద్మజ, షేక్ వల్లియా, ఝూన్సీ, పార్వతి పాల్గొన్నారు.

- ఝూన్సీరాణి స్ఫూర్తితో పోరాడదాం
- స్త్రీ శక్తికి ప్రతీక ఝూన్సీ లక్ష్మీబాయి
- లక్ష్మీబాయి జయంతి రోజున పలువురు ఇతర పార్టీల నుంచి జనసేనలోకి చేరిక
- రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత




అనంతపురం, (జనస్వరం) : అసమాన ధీశాలి, అపూర్వ యుద్ధ నిపుణురాలు, మేధా శక్తి సంపన్నురాలు స్వాతంత్ర సేనాని ఝూన్సీ లక్ష్మీబాయి 194వ జయంతిని పురస్కరించుకుని జనసేనపార్టీ మహిళా కార్యాలయం అనంతపురం నందు రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీలత ఝూన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ ప్రజలపై తెల్లదొరల దమనకాండకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం సాగించి ఆత్మార్పణం చేసిన దిశాలి ఝూన్సీ రాణి అని తెలుపుతూ పవన్ కళ్యాణ్ మహిళా సాధికారతకు, రాజకీయాలలో మహిళల ప్రాధాన్యతకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. అనంతరం వివిధ పార్టీల నుంచి జనసేన పార్టీలోకి పలువురు జనసేనపార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి నగర ప్రధాన కార్యదర్శి రోళ్ళ భాస్కర్, వీరమహిళలు శైలజా, యమునా, కుళ్ళాయమ్మ, అనసూయ, వరలక్ష్మి, మంజుల నాయకులు పూజారి పవన్, ఉత్తేజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



పెనుగొండ ( జనస్వరం ) : పెనుగొండ మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో అసమాన ధీశాలి, అపూర్వ యుద్ధనిపుణురాలు, మేధా శక్తి సంపన్నురాలు, స్వాతంత్ర్య సేనాని, ఝూన్సీరాణి లక్ష్మీబాయి 194వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం పెనుగొండ గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఝూన్సీరాణి లక్ష్మీబాయి స్ఫూర్తితో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు వీర మహిళా విభాగం స్థాపన చేసిన సంగతి మనందరికీ విదితమే. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తామని జనసేన వీరమహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల జనసేన పార్టీ ప్రెసిడెంట్ కంబాల బాబులు, పెనుగొండ గ్రామ ప్రెసిడెంట్ యర్రంశెట్టి బాబురావు, వీర మహిళలు మేకల చంద్రకుమారి, బొరుసు కళ్యాణి, కంబాల సుజాత, కొత్త కోటేశ్వరి, కాకి వెంకటలక్ష్మి , ముత్యాల వరలక్ష్మి, బందారు అన్నపూర్ణ, కంబాల వెంకట గిరిధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



తాడేపల్లి ( జనస్వరం ) : పెంటపాడు మండల దరిసిపర్రు గ్రామంలో ఉభయగోదావరి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్ మధులత గారి ఆధ్వర్యంలో లక్ష్మీ భాయి 194 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమవుతుందని, జనసేనపార్టీ వీర మహిళలకు పెద్దపీట వేస్తుందని, రాబోయే రోజుల్లో ఒక్కొక్క మహిళ ఒక లక్ష్మీ ఝూన్సీ బాయ్ అయ్యి వైసీపీకి తగిన రీతిలో బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చో పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో దర్శిపర్రు ప్రెసిడెంట్ శ్రీమతి కొల శేషావేణి, తదితర వీరమహిళలు పాల్గొన్నారు.